





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 306 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 12 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 306 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 12 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి



- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్న
- వారిని ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్

వివరాలు 2లో..

## రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై
# ఫోకస్ పెట్టాం

- మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు
- అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం
- జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:మన దేశానికి అతి పెద్ద ఆర్థిక వనరు జనాభా అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో జనాభా పడిపోతోందని చెప్పారు. అతి ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు. మన దేశ జనాభా 143 కోట్లు కాగా... చైనా జనాభా 130 కోట్లు అని చెప్పారు. అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతం మాత్రమేనని.... 2.1 శాతం ఫర్టిలిటీ రేటు ఉంటేనే రీప్లేస్ మెంట్ ఉంటుందని... లేకపోతే రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బీహార్ లో ఫర్టిలిటీ రేటు 3 శాతంగా ఉందని, ఏపీలో 1.7 శాతానికి చేరుకుందని చెప్పారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని... ఇప్పుడు ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు గౌరవం దక్కుతోందని చంద్రబాబు అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే... స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు లేదనే చట్టాన్ని తాను తీసుకొచ్చానని... ఇప్పుడు జనాభా పెరుగుదలను తానే సమర్థిస్తున్నానని చెప్పారు.

రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై దృష్టి సారించామని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

- ఏపీ వ్యాప్తంగా నిన్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0
- అందరికీ కృతజ్ఞతలు తెలిపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఇలాంటి కార్యక్రమాలో విద్యార్థుల భవితకు బంగారు బాట వేయొచ్చని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0' కార్యక్రమం విజయవంతం అయిందని చెబుతూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## ఢిల్లీలో మరోసారి భూకంపం.. పరుగులు పెట్టిన జనం



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది. శుక్రవారం(జూలై11) ఢిల్లీ –ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (NCS) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనాలను భయభ్రాంతులకు గురి చేసింది. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

- నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును పెంచిన ట్రంప్ ప్రభుత్వం
- రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు
- యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు చెల్లించాలి



పెన్ పవర్ డెస్క్:అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్–ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది.

వివరాలు 2లో..

## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే

- చదువుకు మించిన ఆస్తి లేదన్న అనిత
- తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువేనని వెల్లడి
- అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన



పెన్ పవర్ డెస్క్:సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటు న్నామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సామాజిక మాధ్యమాల పట్ల పిల్లలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా లేకుండా ఇద్దరినీ తల్లిదండ్రులు సమానంగా చూడాలని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు 2లో..

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు
### ఏపీ డిప్యూటీ సీఎం పవన్




- వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?: పవన్ కల్యాణ్
- హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు
- హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హిందీ దేశ భాష అని వెల్లడి
- హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు దేశం నివ్వెరపోయేలా ఉన్నాయి

- సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్న పయ్యావుల
- ఐటీ ప్రొఫెషనల్స్ తో బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపణ
- బుగ్గన బుర్రకథలు ఆపాలని హితవు



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణానికి సంబం ధించి సిట్ దర్యాప్తులో సంచలన విషయా లు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో ఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపిం చారు. యావత్ దేశం నివ్వెరపోయేలా లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఉదయ్ భాస్కర్ రెడ్డి దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టాడని... ఆయనపై కేసులు పెట్టి తీరతామని అన్నారు. బంగారుపాళ్యంలో

వివరాలు 2లో..

## టీడీపీ వాళ్లేమో ఒక్కొకరిని కంటారు..
### అందరికీ ఇష్టం వచ్చినట్లు కనమని చెబుతారు




పెన్ పవర్ డెస్క్:జనాభా నిర్వహణ గురించి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. గతంలో జనాభా నియంత్రణను పెద్దఎత్తున ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ముగ్గురికంటే ఎక్కువమంది పిల్లలను కంటేనే నిజమైన దేశభక్తి అంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందించిన వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని తనదైన స్టైల్ లో కౌంటర్ ఇచ్చారు. టీడీపీ వాళ్లేమో ఒకరిని కంటారు.. అందరికీ ఇష్టం వచ్చినట్లు

వివరాలు 2లో..

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?
### రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

- ఢిల్లీకి వచ్చిన సిద్ధరామయ్యకు దొరకని రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్
- సొంత పార్టీ నేత, సీఎంను అవమానించారని బీజేపీ విమర్శలు
- గాంధీ కుటుంబం కర్ణాటక కాంగ్రెస్ నేతలను గతంలోనూ అవమానించిందని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రి సిద్ధరామ య్య ఢిల్లీకి వచ్చి అపాయింటమెంట్ కోరితే కలవ కుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకాలంగా అధికార

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ట్విస్ట్... విచారణకు హాజరైన రజత్ భార్గవ



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఈరోజు కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసును విచారిస్తున్న సిట్ అధికారుల నుంచి నోటీసులు అందుకున్న నాటి ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి, మాజీ ఐఏఎస్ రజత్ భార్గవ విచారణకు హాజరయ్యారు. తనతో పాటు తన హెల్త్ కండిషన్ కు సంబంధించిన మెడికల్ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకున్నారు.మరోవైపు, ఈనాటి సిట్ విచారణకు హాజరుకాలేనని ఉదయం ఆయన విచారణాధికారులకు సమాచారం పంపించారు. తన ఆరోగ్యం బాగోలేదని తెలిపారు. అయినప్పటికీ విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని సిట్ స్పష్టం చేయడంతో ఆయన విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే సిట్ అధికారులు ఈ కేసులో పలువురిని విచారించి, అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

- సిట్ విచారణకు హాజరైన మాజీ ఐఏఎస్ రజత్ భార్గవ
- విచారణకు హాజరుకాలేనని ఉదయం సమాచారం పంపిన వైనం
- తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేసిన సిట్ అధికారులు

## ఎడిటర్ వ్యూ

## జగన్ ఆ హామీ ఇస్తేనే మళ్లీ గెలుపట.. లేకుంటే క్యాడర్, లీడర్ వెనకడుగే

వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి. అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోనన్నహామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి.

**కనెక్షన్ కట్ చేసి...**

ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి.

**వాలంటీర్ల వ్యవస్థను...**

జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్థమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. ప్రజలకు కూడా అసలు వైసీపీ నేతలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో స్థానిక నాయకత్వానికి, ప్రజలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. ఈ కారణంగానే గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వాలంటీర్లు వెళ్లలేదు. కార్యకర్తలు వెళ్లలేదు. ఫలితంగా పదకొండు సీట్లకే పరిమితమవ్వాల్సి వచ్చింది.

**మద్యం దుకాణాల విషయంలోనూ...**

ఇక మద్యం దుకాణాల విషయంలోనూ జగన్ ది తప్పుడు నిర్ణయమేనని వైసీపీనేతలు బాహాటంగా చెబుతున్నారు. ఎప్పుడూ లేనిది చరిత్రలో తొలిసారి ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహించడమేంటని, ఆ దుకాణాలు ఉంటే వేలంలో తాము సాధించుకుని పదో పరకో సంపాదించుకునే అవకాశాన్ని కూడా జగన్ పోగొట్టారని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ అధికారంలోకి రావడానికి తమ జేబు నుంచి డబ్బులు తీసి ఖర్చు పెట్టుకున్నా తర్వాత ఐదేళ్ల పాటు సంపాదించుకునే మార్గం లేక ఆర్థికంగా నష్టపోయామన్న ఆవేదన అందరిలోనూ ఉంది. అందుకే జగన్ తొలుత వాలంటీర్లు, మద్యం దుకాణాలపై తన విధానాన్ని చెప్పాలని వైసీపీ నేతలే ప్రశ్నించడం ఇప్పుడు పార్టీ నాయకత్వానికి మింగుడుపడటం లేదు.

# టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి

టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్యమతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందునే ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని సంజయ్ అన్నారు.

స్వామిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదని అన్నారు. బొట్టు పెట్టుకుని వెళితే మసీదులు, చర్చిల్లో ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నించారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

- మొదటి పేజీ తరువాయి

అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది. బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ–94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు. ఈ వీసా ఫీజుల పెంపు 2026 సంవత్సరం నుంచి అమలులోకి రానుంది.

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- మొదటి పేజీ తరువాయి

తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు.

హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

- మొదటి పేజీ తరువాయి

సమాజం స్వచ్ఛందంగా అందించిన మద్దతు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం, విద్యార్థుల ప్రగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 'మెగా పీటీఎం 2.0' ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించడం జరిగిందని మంత్రి వివరించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి, వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నారా లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా, వారి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను మరింత క్రియాశీలం చేసిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అనిత అన్నారు. తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువు అని తెలిపారు. చదువుకు మించిన ఆస్తి లేదని చెప్పారు. కనిపించే దేవత అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో గంజాయి ఏరులై పారేదని విమర్శించారు.

తమ ప్రభుత్వంలో గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుదామని పిలుపునిచ్చారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, "మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?" అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది

## లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు దేశం నివ్వెరపోయేలా ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి

జగన్ పర్యటన సందర్భంగా ట్రాక్టర్ ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని మండిపడ్డారు. ట్రాక్టర్ లాక్కొచ్చి చేసిన ట్రిక్స్ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయని తెలిపారు. వైసీపీలో అస్తిత్వం కోసం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని... వెటకారం తగ్గించుకోవాలని, ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలని హితవు పలికారు. జగన్ రోడ్డు మీదకు వస్తే తలకాయలు కానీ, మామిడికాయలు కానీ పగలాల్సిందేనని చెప్పారు.

## టీడీపీ వాళ్లేమో ఒక్కొక్కరిని కంటారు.. అందరికీ ఇష్టం వచ్చినట్లు కనమని చెబుతారు

- మొదటి పేజీ తరువాయి

కనమని చెబుతారంటూ ఎద్దేవా చేశారు. టీడీపీ వాళ్ళు ముందు పిల్లల్ని కనాలని.. ఆ తర్వాత ఫ్యామిలీ ప్లానింగ్ గురించి మాట్లాడాలని అన్నారు పేర్ని నాని. రాష్ట్రంలో పోలీసులు రెడ్ బుక్ కోసం మాత్రమే పనిచేస్తున్నారని.. లా అండ్ ఆర్డర్ కోసం పనిచేయటం లేదని మండిపడ్డారు పేర్ని నాని. రాష్ట్రంలోని ఆకృత్యాలలో భాగమే కాకినాడ ఘటన అని.. కాకినాడ లైంగిక వేధింపుల ఘటన పోలీసుల పనితీరుకు అద్దం పడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు పేర్ని నాని. తెలుగు అమ్మ వంటిది, హిందీ పెద్దమ్మ వంటిది అంటూ పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ కి కౌంటర్ ఇచ్చారు పేర్ని నాని. పవన్ కళ్యాణ్ మోదీని తిడితే అందరూ తిట్టాలా, ఆయన హిందీ నేర్చుకోవాలంటే అందరూ నేర్చుకోవాలా, మరో పదేళ్లు చంద్రబాబును మోయాలి అంటే అందరూ మోయాలా అంటూ ప్రశ్నించారు పేర్ని నాని.

## ఒడిశాలో అమానుష ఘటన..కొత్త జంటకు తాలిబన్ తరహా శిక్షలు.. ఘోరంగా హింసించారు

పెళ్లి చేసుకోవడమే వారు చేసిన తప్పు. యువ జంట వివాహం స్థానిక ఆచారాలకు విరుద్ధం అని పాశవికంగా దాడి చేశారు. వీరి కలయిక సమాజంలో నిషిద్ధం అంటూ ఘోరమైన శిక్షలు వేశారు. అవమానించారు. ఆధునిక యుగంలోకూడా ఇలాంటి ఘటనలు కలవరం చేపుతున్నాయి. ఒడిశాలోని రాయగడ్ జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. అది ఒడిశాలోని రాయగడ జిల్లాలోని కంజామఝిరా గ్రామం.. ఈ గ్రామంలో ఓ యువ జంట స్థానిక ఆచారాలకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారని దారుణమైన శిక్షను ఎదుర్కొన్నారు. స్వయాన అత్తకొడుకున్న పెళ్లాడిన యువతికి ఘోర అవమానం, దారుణమైన శిక్ష. అక్కడి సాంప్రదాయ నమ్మకాల ప్రకారం.. వారిది దగ్గర సంబంధంగా భావిస్తారు. వారిద్దరి కలయిక నిషిద్ధం. వివాహం చట్టబద్ధమైనప్పటికీ ఈ సంబంధం తోటి గ్రామస్తుల నుంచి తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొంది. వారు ఈ సంబంధాన్ని ఆమోదయోగ్యం కాని ఆచార ఉల్లంఘనగా భావించారు.

**ఎద్దుల్లా పొలం తున్నించారు..**

ఆచారం ప్రకారం.. వారు చేసింది తప్పు కాబట్టి శిక్ష అనుభవించాల్సిందే అని గ్రామస్థులు అవమానకరమైన దారుణమైన రీతిలో ప్రవర్తించారు. ఆ జంటను బహిరంగంగా అవమానపర్చారు. వారిని వెదురు ,చెక్క దుంగలతో తయారు చేసిన కాడికి కట్టారు. ఇది ఎద్దులు దున్నడానికి ఉపయోగించే కాడి లాంటిది. ఎద్దులా వారితో పొలం దున్నించారు. దీనికి సబంధించిన వీడియో వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న వీడియోలో ఆ యువజంట ఎద్దుల్లా నాగలి లాగుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. గ్రామస్తులు అంతా చుట్టూ చేరి వారిని హింసిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ దృశ్యం తాలిబన్ తరహా శిక్షలను పోలి ఉందని , ఇది అమానవీయ రీతిలో ఉందని గ్రామస్తులు ప్రేక్షకుల్లా చూడడం దారుణం అని నెటిజన్లు మండిపడుతున్నారు.

**బహిరంగ అవమానం తర్వాత శుద్ధీకరణ ఆచారం..**

బలవంతంగా పొలం దున్నిన తర్వాత ఆ జంటను గ్రామ మందిరానికి తీసుకెళ్లారు. అక్కడ పెద్దలు వారిచే శుద్ధి కర్మలు చేయించారు. సామాజిక నిబంధనలను ఉల్లంఘించడం ద్వారా ఆ జంట చేసిన 'పాపం'ను శుద్ధి చేయడానికి ఈ చర్యలు తీసుకున్నాం అంటున్నారు గ్రామస్తులు. ఈ శిక్ష వారిని అవమానపరచడమే కాకుండా వారి ధిక్కార తర్వాత వారిని సమాజంలో తిరిగి చేర్చడానికి కూడా ఉద్దేశించబడినవి అని సమర్థించుకున్నారు గ్రామస్తులు.

ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. కార్యకర్తలు , పౌర సమాజ సంఘాలు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు . ఇటువంటి అనాగరిక, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## అభివృద్ధి, సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం







**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 11**

పుల్లల చెరువు మండలం ఐటీవరంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన, సూపరిపాలనలో తొలి ఏడాది వేడుకలలో భాగంగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి పాల్గొన్నారు. మంత్రి రవిని, ఎమ్మెల్యేలను పార్టీ శ్రేణులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లికి ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చాం. ఇంకా ఎవరైనా అర్హులైతే వారికి కూడా ఇస్తాం. ఉచిత గ్యాస్ ఇచ్చాం. ఎన్నికల ముందు మూడు సిలిండర్లు ఇస్తామన్నమూ, ఇచ్చేశామన్నారు.ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం తప్పకుండా అమలు చేస్తాం.ముఖ్యమంత్రి పిల్లల చదువు కోసం ప్రతి పిల్లాడికి 13,000 రూపాయలు ఇచ్చారు. నలుగురైనా, ఐదుగురైనా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా చదివిస్తామని సీఎం చెప్పారన్నారు.జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పిల్లలు అందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చారు. కానీ చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇచ్చే విధంగా తల్లికి వందనం అమలు చేశారు. పదివేల కోట్ల రూపాయలు ఒకేసారి తల్లుల ఖాతాల్లో వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. గ్యాస్ సబ్సిడీ కూడా ఒక తేదీకి ఖచ్చితంగా జమ అయ్యేలా చేశాం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటూ అన్ని కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తున్నాం. రాబోయే రోజుల్లో కూడా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం అని చెప్పారు.ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి మరిన్ని సబ్ స్టేషన్లు మంజూరు చేస్తాం. రెండు కొత్త సబ్ స్టేషన్లు ఇచ్చి ఈ మండల రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తాం. గత ప్రభుత్వంలో రంగానపాలెంలో 220కేవీ సబ్ స్టేషన్‌కు కేవలం కొబ్బరికాయ కొట్టి వెళ్లారు. శాంక్షన్ లేదు, నిధులు లేవు. ఇప్పుడు ఆ 220కేవీ సబ్ స్టేషన్‌ను పూర్తి చేసి అందిస్తామన్నారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం నాబార్డ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా అనుమతించిన ప్రణాళిక పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభించింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి చేతుల మీదుగా పలు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. యర్రగొండపాలెం – పుల్లలచెరువు రోడ్‌కు 285 లక్షలు,యర్రగొండపాలెం – గంజివారిపల్లి రోడ్‌కు 205 లక్షలు,యర్రగొండపాలెం – త్రిపురాంతకం రోడ్ కు 200 లక్షలు,చాపలమడుగు – దొనకొండ రోడ్కు 200 లక్షలు,కవలకుంట్ల గ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ నిర్మాణంకు 80 లక్షల నిధులు కేటాయించబడ్డాయి.ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గానికి మెరుగైన రవాణా సదుపాయాలు, అభివృద్ధికి ఊతం లభిస్తాయని మంత్రి తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు ప్రయాణంలో సౌలభ్యం కలుగుతుందని అన్నారు.ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ కుమార్, ఉగ్ర నరసింహ రెడ్డి, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివింగ్ నాథ్, యర్రగొండపాలెం పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఎంపీపీ కందుల వెంకటయ్య,మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య,రెంటపల్లి సుబ్బారెడ్డి,శనగ నారాయణ రెడ్డి, గజ్జులి భాస్కర్, కుమార్, పోట్ల గోవింద్,టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

## పారిశుధ్యం పై ప్రజలు అవగాహన కల్పిస్తూ, కార్మికుల కు సూచనలు చేస్తూ

### వేకువజాముననే వార్డుల్లో పర్యటిస్తున్న కమీషనర్ రమణ బాబు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 11**

వేకువజామున నే లేచి మున్సిపాల్టీలో జరుగుతున్న పారిశుధ్యం పై ప్రత్యేక నిఘా నుంచారు మున్సిపాలిటీ కమీషనర్ రామనబాబు. కోడికూతకు ముందే , పారిశుద్యకార్మికులు రోడ్లపైకి రాకమునుపే పట్టణంలోని వార్డుల్లో పరిశీలిస్తూ , సమస్యల అవగాహన చేసుకుంటూ, వార్డుల్లో పర్యటన సాగిస్తున్నారు. అదేసమయంలో ఇండ్లలో ఉత్పత్తి అయిన చెత్త సేకరణపై పారిశు ధ్యం కార్మికులకు తగిన సూచనలు సలహాలు ఇస్తూనే మరో ప్రక్క ప్రజలకు అవాఘానకల్పిస్తున్నారు.ఇండ్లలో వచ్చే చెత్తను తడి ,పొడి చెత్తగా వేరు వేరుగా చెత్త సేకరించే కార్మికులకు అందించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను సైడ్ కాలువల్లో వేయవద్దని అవగాహన కల్పిస్తున్నారు. చెత్తను, ,ప్లాస్టిక్ వ్యర్ధాలను సైడ్ కాలువల్లో వేయటం వలన కలిగే అనర్థాలను వివరిస్తున్నారు, సైడ్ కాలువల్లో వ్యర్ధాలను వేయటం వలన కాలువల్లో పూడికచేరి పూడిపోయి మురుగు నీరు రోడ్ల పైకి వస్తుందని, వర్షం కురిసినప్పుడు మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి రోడ్లపై ప్రవాహం వస్తూ ఇబ్బందులు కలిపిస్తాయని, ఎప్పుడైనా చెత్తను చెత్త సేకరించే కార్మికులకు అందజేయాలని చూచిస్తున్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, కొబ్బరి బొండాలు ఇతర వ్యర్థాలను చెత్త సేకరించే వారికే ఇవ్వాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో సైడ్ కాలువల ను శుభ్రం చేస్తుంటే ప్లాస్టిక్ వ్యర్థాలు , వాటర్ బాటిళ్లు కవర్లు కనిపిస్తూ తీసుకొద్ది అవే కనిపిస్తున్నాయని వివరిస్తున్నారు. పట్టణ శుభ్రత కు ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. కాకుండా కొన్ని ప్రాంతాల్లో నీటి కుళాయిలవద్ద నీరు నీరు నింపుకున్న తరువాత కొల్లరిని బంద్ చేయాలని , నీటిని వృధా చేయవద్దని కోరుతున్నారు. తాము పట్టణం సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి తోడ్పాటు అందించాలని కోరారు.ఇదిలావుండగా పట్టణంలో ని సిమెంట్ రోడ్స్ ను ఇష్టారీతిన జియో కంపెనీ నూతన ఫైబర్ కేబుల్ వేసేందుకు రోడ్లమధ్యలో త్రవ్వి కేబుల్ వేసిన అనంతరం ప్యాచింగ్ లు నాణ్యత లోపంగా వేయటం తో పలు చోట్ల గోతులు పడి ప్రమాదకరంగా మారాయని , మరికొన్ని చోట్ల ప్యాచింగ్ లు సరిగా వేయక గుట్టల మాదిరివేశారని వాటిని కమీషనర్ గమనించాలని, ప్రధానంగా వీరన్నభావి రోడ్, ఆంటీ హోటల్ రోడ్ , లైబ్రరీ రోడ్డు లున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

## విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు -ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

## ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 3వ వార్డులో శుక్రవారం సాయంత్రం రాజరాజేశ్వరి గుడి ప్రాంతంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకు రాలు కె కుసుమ కుమారి పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి వార్డు నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఎలా ఉంది గత పాలనకు కూటమి ప్రభుత్వ పాలకు ఉన్న వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. వార్డు పలువురు ప్రజలు సిమెంట్ రోడ్లు కాలువలు సమస్య చెప్పగా ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా సిమెంట్ రోడ్లు కాలువలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.గతంలో ఒక అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి మరో మారు అవకాశం లేకుండా అడ్రస్ లేకుండా పోయిందన్నారు.. గాలికి వచ్చిన పార్టీ గాలికే పోతుందని రాష్ట్రాన్ని వైఎస్ జగన్ సర్వనాశనం చేశాడని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం అమరావతి తో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో ఎన్నో పరిశ్రమలకు ఏపీకి తరలివస్తున్నాయని అభివృద్ధికి మారుపేరుగా ఇచ్చిన మాట నిలబెట్టుకునే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పెన్షన్లు పెంచి ఇచ్చామని ఇంటికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ తల్లి వందనం ఇస్తున్నామన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి మంచి చదువుతోపాటు నాణ్యమైన భోజనం ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు అందిస్తున్న ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే చెందింది అని అన్నారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతుల పండించే పంటకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, వార్డు నాయకులు భవనాసి వెంకటేశ్వర్లు, వేముల ఫణీంద్ర, కందల వెంకట్రావు, సుబ్బరాజు, బల్లిపల్లి రమేష్, పొదిలి మార్కు, ఇత్తడి లక్ష్మయ్య, ఇత్తడి సురేష్, కంసాని మయూరి, పోతురాజు పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, గడ్డం మాలకొండయ్య, మహర్షి శీను, కూనం నరేంద్ర, కల్లూరి శైలజ, సవిడిపోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, పొడపాటి మాధవ, నాదెళ్ల మధు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## పొదిలి డిపోలో ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జూలై 11**

పొదిలి ఆర్టీసీ డిపో ఆవరణలో శుక్రవారం నాడు ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకులు ఏ డి సి కాలేబు ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు అలాగే నాయకులు ముల్లా షరీఫ్, ఆర్ వి పద్మ, ఆర్ రమాదేవి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టినారు ఈ సందర్భంగా ఈయన నాయకులు పలువురు మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులకు చేసిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే కొండలరావు, పి ఏ ఎన్ రెడ్డి, కె.వి. రావు, ఎస్ కే భాష, ఎస్ జిలాని, సుబ్బారావు తో పాటు యూనియన్ కు చెందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి



**పొదిలి, పెన్ పవర్, జూలై 11**

డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పొదిలి ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర అన్నారు శుక్రవారం నాడు డెంగు మాసోత్సవం సందర్భంగా స్థానిక కేజీ బీవీ పాఠశాల నందు డెంగు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ఆయన వివరించారు నీటి నిల్వలు, అపరిశుభ్రత వాతావరణం లాంటి వల్ల డెంగ్యూ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు ఇండ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లపై తప్పనిసరిగా మూతలు వేయాలని డాక్టర్ శరత్ చంద్ర సూచించారు అనంతరం విద్యార్థు లు, వైద్య సిబ్బంది డెంగు అవగాహన ర్యాలీ నిర్వహించారు అలాగే విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు ఎస్ యు ఓ కృష్ణయ్య, హెచ్ ఏ శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎం లు లు కే విజయ, రాణి తో పాటు ఆ శా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాకు గురై మాజీ సర్పంచ్ మృతి



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 11**

రాచర్ల మండలం ఒద్దులవాగుపల్లి మాజీసర్పంచ్ అన్నపురెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం నాడు మొక్కజొన్న పొలం వద్ద విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు భూపాల్ రెడ్డి శుక్రవారం నాడు ఉదయం తన మొక్కజొన్న పంటకు నీరు కట్టేందుకు వెళ్ళాడు. పొలంలో అడుగు పెట్టి బోరు నీటి మోటార్ స్టార్ట్ చేసేందుకు స్టారర్ నొక్కబోగా విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ఇరుగుపొరుగు బారు తెలుసుకొని రక్షించే లోగానే మృతి చెందారు. భూపాల్ రెడ్డి మృతి తో ఒద్దులవాగుపల్లి శోకసంద్రంలో మునిగి పోయింది.

## పొదిలి వైసిపి ఆర్ టి ఐ అధ్యక్షులుగా భాను ప్రసాద్



**పొదిలి, పెన్ పవర్, జూలై 11**

పొదిలి నగర పంచాయతీ వైసిపి ఆర్ టి ఐ విభాగపు అధ్యక్షులుగా పావులూరి భాను ప్రసాద్ నియమితులయ్యారు భాను ప్రసాద్ పొదిలిలో డాక్యుమెంట్ రైటర్ గా ప్రైవేటుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని శుక్రవారం నాడు పొదిలి డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు భాను ప్రసాద్ ను శాలువా, పూలదండతో సన్మానించి, తమ అభినందనలను తెలియజేశారు ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు, వైసీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కె.వి.రమణారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే

# విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం వేలాది కోట్ల ఖర్చు

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. నాగులుప్పలపాడు మండలం, అమ్మనబ్రోలు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని, ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత జిల్లా ఇంచార్జి కలెక్టర్ గోపాల క్రిష్ణ, ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ను, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్ ను పరిశీలించి స్టాక్ రిజిస్టర్ ప్రకారం సరుకులు ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలన చేసి స్టాక్ రిజిస్టర్ ప్రకారం, స్టోర్ రూమ్ లో సరుకుల నిల్వలు వ్యత్యాసం ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ ను అప్ డేట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి గృహం నిర్వహణ పక్కాగా నిర్వహించాలని, సోమవారం నాటికి వసతి గృహం కిటికీలకు దోమతెర మెష్ ఏర్పాటు చేయడం తో పాటు టాయిలెట్స్ మరమత్తులు చేపట్టాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. కంప్లైంట్ బాక్స్ తో పాటు మెనూ చార్ట్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్ ను కుడా ఏర్పాటు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్, వసతి గృహం సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహంలో అనువైన ఖాళీ ప్రదేశం ఉందని, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గోపాల్ క్రిష్ణ, అమ్మనబ్రోలు లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను సందర్శించి స్కూల్లో చదువు బాగా చెబుతున్నారా, ప్రస్తుతం ఏ లెసన్ చెపుతున్నారు అని ఆరా తీస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాఠ్యాంశాల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది. స్కూల్ యూనిఫార్మ్, షూస్ ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని ప్రతి విద్యార్థికి కచితంగా విద్యా కిట్ ఇవ్వాలన్నారు. ఎన్రోల్మెంట్ ఎలా ఉంది, ఎ క్లాస్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు తదితర వివరాలను జిల్లా ఇంచార్జి కలెక్టర్, విద్యాలయం ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూను కచితంగా అమలు చేయాలని, అలాగే నాణ్యతతో భోజనం విద్యార్థులకు అందించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, రుచి చూసారు. గురుకుల విద్యాలయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుకున్నారు. విద్యార్థులకు నిర్దేశించిన షెడ్యుల్ ప్రకారం సిలబస్ పూర్తీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నిర్మలజ్యోతి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఆంధ్ర కేసరి స్మారక చిహ్నం ఏర్పాటుచేయాలి

### - ముఖ్యమంత్రికి సీనియర్ జర్నలిస్ట్ నెమ్మాని సీతారామమూర్తి వినతి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 11**

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి స్మారక చిహ్నం ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, నూతనంగా నిర్మించనున్న అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలని ఒంగోలు పట్టణం కు చెందిన ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నెమ్మాని సీతారామమూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరారు. ఇటీవల తాను స్వయంగా... మంత్రి లోకేష్ కార్యాలయంలో, సి ఆర్ డి ఏ కమిషనర్ కార్యాలయ అధికారులకు అలాగే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలోని నాయకులకు ఈ వినతి పత్రం అందించినట్లు నెమ్మాని సీతారామ మూర్తి తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతి రాజధానిలో స్వాతంత్ర సమర వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారని, ఆ రెండు విగ్రహాలు తో పాటు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం కూడా ఏర్పాటు చేసినట్లు అయితే వీటి ద్వారా తెలుగువారి గొప్పతనం, వారి త్యాగనిరతి భావితరాలకు తెలుస్తాయని అన్నారు. ప్రకాశం ప్రజల మనిషి. ప్రజలంటే ప్రకాశం. ప్రకాశం అంటే ప్రజలు అని చెప్పేవారు. ఆయన న్యాయవాద వృత్తి ద్వారా సంపాదించిన కోట్లాదిరూపాయలను దేశస్వాతంత్రం కోసం ఖర్చు పెట్టిన త్యాగధనుడు ప్రకాశం పంతులు. తన ముందుతరాలకొరకు ఒక్కరూపాయి మిగల్చుకోకుండ ప్రజాసేవ చేసిన నిస్వార్థ ప్రజానాయకుడు. మనరాష్ట్రంలో పుట్టిన గొప్ప జాతీయనాయకుడు. గాంధీ,నెహ్రూలకు సమకాలీకుడు, సమఉజ్జీ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ తొలిముఖ్యమంత్రి. ఆనాడు చెన్నపట్నం నుంచి మనను మద్రాసు వాళ్ళు తరిమేస్తే... ధైర్యం కోల్పోక కర్నూలులో గుడారాలు వేసి తన కార్యాలయాలను ప్రారంభించి పరిపాలన ఆరంభించాడు. నేడు కర్నూలులో మనం గుడారాల కాలనీ ని చూడవచ్చు. కేంద్రంతో పోరాడి నిధులు సాధించి, విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజీ నిర్మాణం కావించాడు. జమీందారీ వ్యవస్థని రద్దు చేసి పేద ప్రజల వెనకాల నిలబడ్డాడు. వారి స్మారక చిహ్నం కూడా ఏర్పాటు చేయడం యువతరానికి స్ఫూర్తిదాయకం. క్వాంటం వాలిగా అవతరించిన అమరావతిలో, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించాలని ఆయన కోరారు.

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### - జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 11**

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు ఈనెల 12, 13వ తేదీలలో కడపలో జరుగుతున్న నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక గోడపత్రికను కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ దృక్పథాన్ని, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందిస్తూ ప్రజలను చైతన్యం కలిగిస్తుందని ఉత్తమ పౌర సమాజ నిర్మాణం దిశగా జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని అన్నారు. జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది నాయకులు ఈకార్యక్రమానికి హాజరవుతున్నారని, అదే రోజున నూతన కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అనేక తీర్మానాలు ఈమహాసభలలో ప్రవేశపెడతామని అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజాసంఘాల ప్రతినిధులు అందరు ఈకార్యక్రమానికి హాజరవుతున్నారని ఆయన అన్నారు. కాబట్టి జనవిజ్ఞాన వేదిక నాయకులందరూ మహాసభలకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని కార్యక్రమాల్లో తమకు సహకరిస్తున్నటువంటి డాక్టర్ పెరుగు మురళి కృష్ణ ఇంకా తదితర డాక్టర్లు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు కెటిసి పాపారాయుడు, ఫణీంద్ర కుమార్, ఉపాధ్యాయులు సురేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ పై ఉన్న జీవాలను రక్షించబోయి

# రైల్ క్రింద పడ్డ వ్యక్తి

**రంగారెడ్డి పల్లె వాసిగా గుర్తింపు**

**కొనఊపిరి ఉండగా అదే ట్రైన్ లో గిద్దలూరు కు తరలింపు**

**వైద్యశాలకు తరలించే లోగానే మృతి**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 11**

యడవల్లి సత్యవ్రోలు మధ్యలో రైలు పట్టలపై నుండి గొర్రెలను రక్షించడానికి ప్రయత్నించి రంగారెడ్డి పల్లెకు చెందిన రాదాకృష్ణ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్ (199/9) దగ్గర్లో సుమారు 10 గొర్రెలు (జీవాలు) మృతి చెందినట్లు రైల్వే ప్రయాణీకులు ద్వారా తెలిసింది. యడవల్లి గ్రామసమీపంలో రైల్వే ట్రాక్ కు దగ్గర లో గల పొలంలో గొర్రెలని మేపుకుంటున్నాడు. అయితే గోర్లు కొన్ని రైల్వే ట్రాక్ పైకి వెళ్లాయి . అదేసమయం లో రైలు రావటం గమనించిన గొర్రెల కాపరి రాధాకృష్ణ గొర్లను రక్షించేందుకు రైల్వే ట్రాక్ పైకి వెళ్లి గొర్లను అదిరించి తొలుతుండగా రైలు రానే వచ్చి రాధాకృష్ణను ఢీకొట్టింది కానీ ప్రాణం ఉండటం గమనించిన లోకో పైలెట్ అదే రైల్లో రాధాకృష్ణకు వైద్యం చేయించేందుకు గిద్దలూరు తరలించారు కానీ మార్గమధ్యలోనే రాధాకృష్ణ తుదిశ్వాస విడిచారు మృతదేహాన్ని గిద్దలూరు లో దించి వెళ్లారు . మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. అదేసమయంలో రైలుక్రింద పడి షుమారు 10 గోర్లు చనిపోయాయని తెలిసింది.







## 12వ తేదీన కొమరోలు మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేత

**33 కెవి కొమరోలు ఫీడర్ ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్, కొత్త లైన్లు ఏర్పాటు కారణంగా అన్ని గ్రామాలకు సరఫరా నిలిపివేత.**

**కొమరోలు ట్రాన్స్కో శ్రీనివాసులు ప్రకటన.**

**కొమరోలు పెన్ పవర్ జూలై 11**



కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలకు ఈనెల 12వ తేదీ శనివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లుగా కొమరోలు ట్రాన్స్ కో ఏ ఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కొమరోలు లోని 33 కె.వి ఫీడర్ ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్ మరియు ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నందువల్ల ఈనెల 12వ తేదీ శనివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన తెలిపారు. కావున విద్యుత్తు వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# సీఎం చంద్రబాబుతోనే సంక్షేమం అభివృద్ధికి బాటలు

## డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు







**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 11**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన దిశను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలో సంక్షేమము అభివృద్ధికి నాంది పడిందని మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కోవిలంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో కోవిలంపాడు 86,87 బూత్ లలో, పెద్ద రాజుపాలెం 106 బూత్,కంభంపాడు 90 బూత్ గ్రామాలలోని టిడిపి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని పేదరికం లేని సమాజం కోసం కలలు కంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచామని,టీచర్ల కొరత తీర్చడానికి టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించారని, అన్నా క్యాంటీన్లు, మహిళలకు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రూ.20 వేల సాయాన్ని అందించనున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు యన్ సి మాలకొండయ్య, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, ధనెంకుల మాలకొండయ్య, నక్కల ఎరుకలయ్య, యూనిట్ ఇన్చార్జి చావా చంద్రశేఖర్, అట్లూరి రామకృష్ణంరాజు, చావా సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జబ్ భాషా, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కోవిలంపాడు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, కామనబోయిన వెంకటస్వామి, బాల కాశయ్య, తెల్లగొర్ల సుబ్బారాయుడు, మితికాల సత్యం, రావుల సూరి, వెంకటసుబ్బయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే ఖరీఫ్ -2025 పై రెవిన్యూ, వ్యవసాయ సహాయకులకు శిక్షణ





**గిద్దలూరు పెన్ పవర్ జూలై 11**

గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే ఖరీఫ్ -2025 పై గ్రామ స్థాయి రెవిన్యూ అధికారులు , వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఈ-పంట కార్యక్రమం మరింత ఖచ్చితత్వం,పారదర్శకం గా ఉండేలా మార్గదర్శకాలు, విధి విధానాలు అమలులోకి తీసుకురావడం జరిగిందని వాటికి అనుగుణంగా ఈ పంట నమోదు చేయాలని ఎక్కడ తప్పిదాలు జరగకూడదని, వ్యవసాయేతర, ప్రభుత్వ భూములకు ఈ-పంట నమోదు చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో డౌన్లోడ్ అయిన ప్రతి సర్వే నెంబర్ తప్పనిసరిగా జియో ఫెన్సింగ్ విధానంలో ఫీల్డ్ సర్వే చేసి ఫోటో తీయాలని, పెరినియల్ పంటలు కూడా మరల నమోదు చేయాలని, పంట వేయని బీడు భూములను వేరుగా నమోదు చేయాలని, పొలం గట్ల మీద వేసిన పంటను కూడా సర్వే చేయాలని, రైతు సాగుచేసిన పంట వివరాలు, రకాలు నమోదు, నీటి వనరులు మొదలైనవి విధిగా చేయాలని కోరారు, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు ఆధారంగా పంట నమోదు చేయాలని తెలుపుతూ పంట నమోదు తో పాటు ఈ కేవైసీ కార్యక్రమం కూడా త్వరగా పూర్తి చేయాలని మండల స్థాయి , జిల్లాస్థాయి అధికారులు పంట నమోదు చేసిన వివరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ,ఉద్యాన, పట్టు పరిశ్రమ సహాయకులు పాల్గొన్నారు.

## పొదిలి ఏఎంసి చైర్మన్‌గా డాక్టర్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, జూలై 11**

పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ సయ్యద్ ఇమాంస నియమితులయ్యారు ఈ మేరకు శుక్రవారం నాడు పొదిలి మార్కెటింగ్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మార్కెటింగ్ కమిటీ పాలకవర్గ అధ్యక్షులుగా స్థానిక ఆర్ ఎంపీ వైద్యులు డాక్టర్ ఇమాంసాను ప్రభుత్వం నియమించింది అలాగే పాలకవర్గానికి గౌరవ చైర్మన్ గా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నీ ప్రభుత్వం నియమించింది అదేవిధంగా 14 మంది పాలకవర్గ సభ్యులతోపాటు పొదిలి నగర పంచాయతీ కమిషనర్, మాదాలవారిపాలెం సహకార సంఘం అధ్యక్షులు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి లను కలిపి మొత్తం 20 మందిని పొదిలి మార్కెటింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది పాలకవర్గ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా ప్రముఖ తెలుగుదేశం నాయకులు, అలాగే ఇమాంస గతంలో ఎంపీటీసీ సభ్యులుగా కూడా పనిచేశారు స్థానిక ప్రముఖ ఆర్ఎంపి వైద్యులుగా పేరు సంపాదించుకొని, తనదైన శైలిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇమాంసాకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం పట్ల పలువురు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు అదేవిధంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ పోలేరమ్మకు చీర సారే కార్యక్రమం







**దొనకొండ జూలై 11 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో ఆశాడ బహుళ పాద్యమి శుక్రవారం పురస్కరించుకొని శ్రీ ఆనంద ఆశ్రమం ఉత్తర ద్వారం ప్రక్కన వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తల్లికి ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేసి శ్రీ పోలేరు అష్టోత్తర శతనామావళి కుంకుమ పూజలు సోడాసోప చారపూజలు నిర్వహించి పులిహార పొంగళ్ళు చద్దులు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమానికి మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు శ్రీ భైరవనంద స్వామి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - ఏఐటీయూసీ జిల్లా సమితి వినతి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 11**

జిల్లాలోని మున్సిపాలిటీ, కార్పొరేషన్ లలో పనిచేసే పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగాల్లో పని చేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్ర వారం డిఆర్ఓ కి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికులను ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని, పారిశుద్ధ్య ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాల పెంపుపై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచి ఇవ్వాలని ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికీ సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. జిల్లాలోని మునిసిపాలిటీ, కార్పొరేషన్ లలో జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ. 26,000లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులు పనిచేస్తూ చనిపోయిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని ఒంగోలు నగరపాలక సంస్థలో చనిపోయిన రిటైర్మెంట్ అయిన కార్మిక బదులు వేరే వారిని తీసుకుంటున్నారని దీని మీద ఎంక్వయిరీ చేయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాసర్, కిరణ్, కోటయ్య, ఖాసిం వలి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# టి బి ముక్త భారత్ లక్ష్యం

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి ధీరేంద్ర పిలుపు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

ఆరోగ్య సంరక్షణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ధీరేంద్ర పిలుపు ఇచ్చారు. సింగరాయకొండ చంద్రబాబు నాయుడు కాలనీ లోని ఉమర్ మసీదు లో నిర్వహించిన ఇంటిన్సిఫైడ్ టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా ధీరేంద్ర టి బి వ్యాధి పై అవగాహన కల్పిస్తూ ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు జ్వరము ఉన్నా దగ్గినప్పుడు కళ్ళే లో రక్తం పడడం బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే అలాంటి వారు వెంటనే సమీపం లోని వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎటు వంటి అనుమానం వచ్చినా సమీపం లోని టి బి సేవా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులకు చూపించి తగిన వైద్య సలహాలు పొందాలన్నారు. టి బి కి ఆయుష్మాన ఆరోగ్య మందిర్ ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన పరీక్షలు ఉచితంగా పొందే అవకాశం ఉందని దాన్ని సద్వినియోగం



చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా శుక్ర వారం మసీదులో ప్రార్థనకు వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య పర్యవేక్షకుడు మసూద్ ఆలీ,టి బి పర్యవేక్షకుడు నిస్సార్ హాఫీజ్ సాహెబ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# నాగర్పమ్మతల్లికి ఆషాడ మాస సారె ఉత్సవం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 11**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ నాగర్పమ్మతల్లికి ఆషాడ మాస సారె ఉత్సవాన్ని భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ నిర్వాహకులు నాగర్పమ్మ తల్లి ని ప్రత్యేక అలంకరణ చేశారు ఉదయం 9 గంటల నుండి మహిళలు ఆషాడ మాస సారెలతోపాటు చీర జాకెట్టు గాజులు పూలు పండ్లు తాంబూలాలతో ఊరోగింపుగా మేళతాళాల మధ్య అమ్మవారికి ఆషాడ మాస సారెలు సమర్పించి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమమునకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దివ్య దర్శనం పొందారు నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు అనంతరం భక్తులకు అన్నప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు.

# అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

## మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూలై 11**

నిర్ణీత ధరల కన్నా అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు శుక్రవారం నాడు ఆయన పట్టణంలోని ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ జరిపారు ఈ సందర్భంగా ఆయా షాపుల నుండి పురుగు మందులు, ఎరువులు, గణాల నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం లేబరేటరీ కి పంపించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పలు హెచ్చరికలు జారీ చేశారు రైతులు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు సంబంధించిన రసీదులను షాపుల యజమానులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన ఆదేశించారు అలాగే కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా, అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా షాపుల యజమానులు వ్యాపారాలు నిర్వహిస్తే, అటువంటి షాపుల లైసెన్సులు రద్దు చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు.

## రైతులకు 50శాతం రాయితీల యూనిట్లపై అవగాహన కల్పించాలి - వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్





**కార్పొరేషన్ పెన్ పవర్, జూలై 11**

జిల్లాలోని 12 మండలాల ఏపీ ఆర్ ఐ జి పి సిబ్బందితో శుక్రవారం నాడు ఒంగోలులోని వెలుగు ట్రైనింగ్ సెంటర్ నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం వాటి అనుబంధ సంస్థలకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ వెన్నుదన్నుగా ఉండాలని అన్నారు. రైతులకు 50శాతం రాయితీ యూనిట్ల గురించి తెలియచేయాలని చెప్పారు. మునగ, వెదురు సాగు అలాగే తేనెటీగల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అలాగే సోలార్ యొక్క ఉపయోగం కొర్రమీను పెంపకం గురించి చిన్న, సన్న కారు రైతులకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ తో పాటు జోసఫ్, సంధ్యారాణి, డి.దానం, జె.నారాయణ, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జేసి గోపాలకృష్ణ కి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అభినందనలు

**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 11**

సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న;;దళిత గిరిజనులలో అట్టడగు వర్గాలలో ఉన్న యానాది కులస్తులలో 7 కుటుంబాలకు చెందిన;33 మందిని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ దత్తత తీసుకొని వారి యోగక్షేమాల కోసం కృషి చేయడం అత్యంత అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు దళిత గిరిజనులను దత్తత తీసుకున ఏకైక వ్యక్తి జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అని కొనియాడారు. మానవత్వం చాటుకున్న గొప్ప మనిషి జేసి అని బిళ్ళా చెన్నయ్య పేర్కొన్నారు.

# ఘనంగా ఇమామ్ హుస్సేన్ వర్ధంతి వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 11**

మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు దివంగతనేత కోవిలంపాడు గ్రామమునకు చెందిన షేక్ ఇమామ్ హుస్సేన్ 9వ వర్ధంతి వేడుకలను బెంగళూరులోని మడివల లో వారి కుమారులు షేక్ పాశ్చామియా, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, చిన్న బంధుమిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దివంగత నేత ఇమామ్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆ నేత జీవితం ఆలోచనలపై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో నాయకులు బంధుమిత్రులు అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా - జిల్లా ఎస్పీ



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఒంగోలు, శ్రీ ప్రతిభా విద్యా సంస్థ చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కి అత్యాధునిక సాంకేతికత కూడిన డిజేఐ ఎయిర్3ఎస్ డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కృష్ణ కి జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, జూద కార్యకలాపాలు, బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగినా డ్రోన్ టెక్నాలజీతో పసిగడతామని, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, పోలీసులకు ఒక డేగ కన్ను లాగా ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను కఠినంగా ఎదుర్కొంటామని, ప్రజల సహకారంతో నేర నియంత్రణ మరింత సమర్థంగా నిర్వహించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ, నల్లూరి సీతారామాంజనేయులు నల్లూరి జయప్రకాష్, నారాయణ ప్రతిభ ప్రిన్సిపాల్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుంచేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**పొదిలి, పెన్ పవర్, జూలై 11**

మండలంలోని కుంచేపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ఇంటింటికి తెలుగుదేశం నాయకులు తిరిగి రాష్ట్రంలోనే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గల కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు ఆవులూరి ఎల్లమంద, దోర్నాల అంజిరెడ్డి, పి చిన్న గోవిందరెడ్డి, జయరాం రెడ్డి, బాదం నాగిరెడ్డి, బాదం గోవిందరెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ నేత భూపాల్ రెడ్డికి నివాళులు అర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ జులై 11**

రాచర్ల మండలం, ఒద్దులవాగుపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు అన్నపురెడ్డి భూపాల్ రెడ్డి మృతి చెందారు. వారి మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఒద్దులవాగుపల్లె గ్రామానికి చేరుకొని భూపాల్ రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. భూపాల్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి అన్నీ విధాలుగా అండగా ఉంటుందన్నారు.. వారితో పాటు పలువురు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. వై సిపి నాయకులు పిడతల గిద్దలూరు నియోజకవర్గ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఒద్దులవాగుపల్లి కి వెళ్లి అనాపురెడ్డి భూపాల్ రెడ్డి భౌతికాయం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. కుటుంభ సభ్యులను ఓదార్చారు.

**ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి నివాళి**

ఒద్దులవాగుపల్లి మాజీ సర్పంచ్ అన్నపు రెడ్డి మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి భూపాల్ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంభ సబ్యులను పరామర్శించి తన ప్రఘాడ సంతాపం తెలిపారు.

# మాదక ద్రవ్యాలు రవాణా పై ఉక్కు పాదం

**- జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్**







**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 11**

నిషేధిత గంజాయి మాదకద్రవ్యాల రవాణా చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒంగోలు రైల్వే స్టేషన్లో పోలీస్, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులతో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహిం చారు. మాదకద్రవ్యాలను గుర్తించే పోలీస్ డాగ్ స్క్వాడ్ తో కలిసి ఒంగోలు రైల్వే స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళలోని బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సెంటర్లు, అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి పార్సిల్‌ను అణువణువునా ముమ్మరంగా పరిశీలించారు. ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి భోగిలను విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో జిఆర్ పి ఇన్స్పెక్టర్ మౌలా షరీఫ్, మహిళా పియస్ ఇనస్పెక్టర్ సుధాకర్, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కొండయ్య, ఈగల్ టీం, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు న్యాయం చేయండి

**పోలీస్ స్టేషన్ వద్ద లక్షిత్ బంధువుల ఆందోళన.**

**లక్షిత్ మృతిపై బంధువులు పలు అనుమానాలు.**







**పెన్ పవర్ కంభం జులై 11**

కంభం పోలీస్ స్టేషన్ ముందు లింగోజిపల్లె గ్రామానికి చెందిన లక్షిత్ బంధువులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. లక్షిత్ మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని అవి నివృత్తి చేయాలని వారు పోలీసులను కోరారు. బాగా పత్రికలలో జిల్లా ఎస్పీ సీఎం నారాచంద్రబాబు నాయుడు కి అడవిలో లక్షిత్ మృతి చెందినట్లు సమాచారం ఇవ్వడం తాము జీర్ణించుకోలేకపోతున్నామని పోలీసుల వద్ద విన్నవించారు. కాగా లక్షత్ మృతదేహాన్ని పోస్టుమార్టం పూర్తి నివేదిక రావడానికి సుమారు నెలకు పైగా పడుతుందని అందులో ఎలాంటి సమాచారం వస్తుందని వేచి చూస్తున్నామని సీఐ మల్లికార్జున ఎస్ఐ నరసింహారావు వారికి వివరించడం జరిగింది. కాగా కేసు పై ఎన్నో అనుమానాలు ఉన్నాయని వెంటనే నిందితులను పట్టుకునే విధంగా పోలీసులు జోక్యం చేసుకోవాలని మృతుని బంధువులు కుటుంబ సభ్యులు కోరడం జరిగింది. తాము త్వరగా ఈ కేసు విషయం తెలుస్తామని స్టేషన్ వద్దకు వచ్చిన వారికి పోలీసులు సానుకూలంగా సమాధానం చెప్పడం జరిగింది.

# విద్యార్థి కిట్లకు బయోమెట్రిక్ వేయించాలి

## మండల విద్యాశాఖాధికారి కొండారెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 11**

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించిన కిట్లు సామాగ్రికి బయోమెట్రిక్ వేయించాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు శుక్రవారం ఆయన చింతపూడి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు చింతపూడి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 3200 మంది విద్యార్థులకు కిట్లు అందించామన్నారు యూనిఫామ్, బూట్లు, బ్యాగులు, బెల్టులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిక్షనరీలు విద్యార్థులకు సరఫరా చేయటం జరిగిందన్నారు ఇంకా ఎవరికైనా కిట్లు అందకపోయినా సరిపోకపోయినా తెలియపరచాలని వెంటనే సరఫారా చేస్తామన్నారు నాగులవరం ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఎంత మేరకు సిలబస్ పూర్తయిందో అడిగి తెలుసుకున్నారు పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు నాగులవరం ఉన్నత పాఠశాలలో నూరు శాతం విద్యార్థులు యూనిఫారం బూట్లు ధరించి పరిపూర్ణ కిట్ల సామాగ్రితో హాజరయ్యేలా చర్యలు చేపట్టిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూదాల డేవిడ్ మరియు ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఐ గా పదోన్నతి అభినందించిన జిల్లా ఎస్పీ

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ల (ఏఆర్ ఎస్ఐ 1024) గా విధులు నిర్వహిస్తున్న వి.తిరుపతి స్వామి ఆర్మ్‌డ్ రిజర్వ్ సబ్-ఇన్స్పెక్టర్ (ఆర్ఎస్ఐ) గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ వి.తిరుపతి స్వామి శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నత పొందిన ఆయనను జిల్లా ఎస్పీ అభినందించారు.



# ఉడుముల వెంకట సుబ్బారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన గంగసాని హుస్సేన్ రెడ్డి



**పామూరు,పెన్ పవర్, జూలై11**

దూబగుంట గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి (యర్రపురెడ్డి) అనారోగ్యం కారణముగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్ఆర్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, కందుల శివరామిరెడ్డి, కోట వెంకట కృష్ణారెడ్డి, మన్నే హరనాథరెడ్డి, సూరీపోగు మాల్యాద్రి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

# ఎన్నికల నిర్వహణలో బిఎల్ఓ సూపర్వైజర్ల పాత్ర ఎంతో కీలకమైంది

### ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపుల లో స్పష్టమైన నిబంధనలు పాటించాలి.

### ఎన్నికల నిర్వహణ సమయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలి -స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం వి శివరామిరెడ్డి.

**కొమరోలు పెన్ పవర్ జూలై 10**

ఎన్నికల నిర్వహణలో బిఎల్వోల, సూపర్వైజర్ల పాత్ర ఎంతో కీలకమైందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి శివరామిరెడ్డి పేర్కొన్నారు. కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు లోగురువారం మండలంలోని 41 మంది బిఎల్ఓ లు సూపర్వైజర్లకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఇబ్రహీం ఖలీల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ, కేంద్రీ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తనతో పాటు చింతల పల్లె వీఆర్వో అంకయ్య ఢిల్లీకి వెళ్ళామని, అక్కడ ఎన్నికల నియమ నిబంధనలపై శిక్షణ పొందామని తెలిపారు. అక్కడ పొందిన శిక్షణను తమకు వివరిస్తున్నామని అన్నారు. అందువల్ల బిఎల్వోలు ఓటర్ల తొలగింపు, చేర్పులు ,మార్పులు తదితర వాటిపై ఎన్నికల కమిషన్ నియమ నిబంధన లోబడి విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అంతేకాక ఖచ్చితమైన సమాచారంతోనే ఓటర్ల తొలగింపు చేర్పులు మార్పులకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో ఒక్కొక్క పోలింగ్ బూతులో 1500 మంది ఓటర్లు ఉండేవారని ,అయితే దీనితో పోలింగ్ బూత్ నివారణకు ఇబ్బందులు కలుగుతున్నాయనే ఆలోచనతో ఒక పోలింగ్ బూతులో కేవలం1200



మంది ఓటర్లు ఉండే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, మిగిలిన 300 మంది ఓటర్లను సమీప పోలింగ్ బూతులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు .సూపర్వైజర్లు కూడా బిఎల్ఓ లకు పూర్తి సహకారం అందిస్తూ వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. బిఎల్వోలు సూపర్వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ల లక్ష్యాలను నెరవేర్చాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఇబ్రహీం ఖలీల్ మాట్లాడుతూ ఓటర్ల చేర్పులు మార్పులు తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను జాగ్రత్తగా నింపే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, దరఖాస్తులలోని వివరాలను



నిశితంగా పరిశీలించిన అనంతరమే వాటిని ఆమోదించాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉత్పన్నమైన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి వారి సూచనలను పాటించాలని కోరారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని 41 మంది బిఎల్వోలు, సూపర్వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, రాబోయే రోజులలో కూడా అవే ఆశయాలతో లక్ష్యాలతో విధులు నిర్వహించి కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు పెద్దదేవ నాయక్ ,రంగనాయకులు, శ్రీవిద్య తోపాటు 41 మంది బిఎల్ఓ లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 11**

మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతీయ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒంగోలు జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయస్థానాల వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. భాస్కరరావు, సీనియర్ న్యాయవాదులు పైనీడి సుబ్బారావు, నెల్లూరు సత్య శ్రీనివాసులు, సిరిగిరి సరళ, గ్రేస్ కుమారి, న్యాయ సేవ సహాయకులు పి సతీష్ పాల్గొన్నారు.

# భద్రాచలం సీతారాముల సన్నిధిలో బైరెడ్డి, దారపనేని





**పామూరు, పెన్ పవర్ జూలై 11**

భద్రాచలంలో సీతా సమేతంగా కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానంలో ప్రతి శుక్రవారం ఆ సీతారాముల కు బంగారు తొడుగు ఆభరణాలను అలంకరిస్తారు. శుక్రవారం సీతారాముల దర్శనం సకల సంపదలకు, ఆయురారోగ్యాలకు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని, అఖండ కోటి బ్రహ్మాండ నాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. యడవల్లి వెంకట్ రెడ్డి, పత్తిపాటి నాగయ్య సీతారాముల వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# ఈ పంట నమోదు కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలి

### ఇలాంటి పొరపాట్లు లేకుండా, మార్గదర్శకాలను పాటిస్తూ ఈ పంట నమోదు కార్యక్రమం చేపట్టాలి.

### కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి.

**కొమరోలు పెన్ పవర్ జూలై 11**

కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ పంట నమోదు కార్యక్రమాలను పారదర్శకంగా, ఖచ్చితత్వం మార్గదర్శకాలను పాటిస్తూ నమోదు చేయాలని కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి తెలిపారు .ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే ఖరీఫ్ -2025 పై కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఈ పంట కార్యక్రమం మరింత ఖచ్చితత్వం, పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలను ,విధివిధానాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని తెలిపారు .వాటికి అనుగుణంగా వీఆర్వోలు ,వ్యవసాయ శాఖ సహాయకులు సమన్వయంగా పనిచేసి ఈ పంట నమోదు చేయాలని కోరారు. ఆ సందర్భంలో ఎలాంటి పొరపాట్లకు ,తప్పిదాలకు అవకాశం ఇవ్వరాదని ఆమె తెలిపారు. వ్యవసాయేతర భూములు, ప్రభుత్వ భూములకు ఈ పంట నమోదు చేయరాదని ఆమె వివరించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో డౌన్లోడ్ చేయబడిన ప్రతి సర్వే నెంబర్ తప్పనిసరిగా జియో ఫెన్సింగ్ విధానంలో ఫీల్డ్ సర్వే చేసి ఫోటో తీయాలని, బహు వార్షిక పంటలు కూడా మరలా నమోదు చేయాలని, పంట వేయని బీడు భూములను పంట లేనట్లుగా నమోదు చేయాలని ఆమె కోరారు. రైతు సాగుచేసిన పంట వివరాలు, పంట రకం, నీటి వనరులు, తదితర వాటిని విధిగా నమోదు చేయాలని వివరించారు .కౌలు రైతులకు సిఆర్సి కార్డు



ఆధారంగా పంట నమోదు చేయాలని, పంట నమోదు తో పాటు ఈ కేవైసీ కార్యక్రమం కూడా త్వరగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు పంట నమోదు చేసిన వివరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉంటారని అందువల్ల వీఆర్వోలు ,వ్యవసాయ సహాయకులు ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం పాటించకుండా ఖచ్చితమైన సమాచారంతో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి ఈ పంట నమోదులో జిల్లాలో కొమరోలు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఆమె కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారులు పీకౌసర్ ,కే శిరీష, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన వన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా నేనున్నా !

### - మరియమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకున్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి నేను అండగా ఉంటాను అని ముందుకు వచ్చారు జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి)ఆర్. గోపాలకృష్ణ. మీ కుటుంబ సర్వతోముఖాభివృద్ధికి బాసటగా నిలుస్తాను ' అని భరోసా ఇచ్చారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదప్రజలకు, పై స్థాయిలో సంపన్నులుగా ఉన్న 10శాతం ప్రజలు అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకం పీ - 4. ప్రభుత్వ ఆలోచన, ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా వ్యక్తిగతంగా తాను కూడా పేదలకు అండగా నిలుస్తాను అంటూ ముందుకు వచ్చారు గోపాలకృష్ణ ! ఇందులో భాగంగా శుక్రవారం మద్దిపాడు మండలం, మల్లవరం గ్రామంలో ఆయన పర్యటించారు. దళితురాలైన గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని కలెక్టర్ సందర్శించారు. కుటుంబ



సభ్యులతో కలిసి ఇంట్లో కూర్చుని ప్రత్యేకంగా వారితో మాట్లాడారు. తన భర్త చనిపోయారని, కుమార్తె , కుమారుడు ఉన్నారని, కూలి పనులు చేసుకునే తమకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు మరియమ్మ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిని అడిగి తెలుసుకున్న కలెక్టర్ వారసత్వంగా వచ్చిన స్థలంలో కట్టుకోవడానికి తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సహాయం కూడా చేస్తానని చెప్పారు. జీవనోపాధి కోసం కిరాణా షాపు గానీ, టిఫిన్ షాపు గానీ ఆసక్తి మేరకు మరియమ్మ ఏర్పాటు చేసుకునేటట్లు సహాయం చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఆమె కుమార్తెకు క్రాఫ్ట్ వర్క్, టైలరింగ్ లో ఆసక్తి ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్ ఆ రంగంలోనూ రాణించేలా తోడుగా ఉంటానని చెప్పారు. ఇంటర్మీడియట్లో ఆగిపోయిన కుమార్తెను ఆ కోర్సు పూర్తి చేయించేలా చదివిస్తానన్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నట్లు మరియమ్మ చెప్పారు. పేదరికం నుంచి కుటుంబం బయటపడేలా అవసరమైన సహాయం చేస్తానని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా తొలుత నెల రోజులకు సరిపోయేలా కిరాణా సరుకులు, బియ్యం, కూరగాయలను కలెక్టర్ అందించారు. గ్రామంలో శ్మశాన వాటిక సమస్య ఉన్నదని, మురుగు కాలువలు లేవని స్థానికులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. శ్మశాన వాటిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ ఆదిలక్ష్మిని ఆయన ఆదేశించారు. దశలవారీగా గ్రామంలో మురుగునీటి కాలువలను తవ్వించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జ్యోతిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, గ్రామ సర్పంచి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న గొట్టిపాటి, కందుల



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 11**

శ్రీశైలంలో వెలసిన జ్యోతిర్లింగం శ్రీ మల్లిఖార్జున స్వామిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , మార్కాపురం,గిద్దలూరు శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భూ సేకరణ క్లెయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ క్లెయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్ హెచ్- 565, ఎన్ హెచ్- 216, ఎన్ హెచ్- 544 డి, ఎన్ హెచ్- 167బి, ఎన్ హెచ్- 765, ఎన్ హెచ్- 544 జి, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పురోగతి పై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ప్రాజెక్టుల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, సంబంధిత ప్రాజెక్టు లకు సంబంధించి భూ సేకరణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ల్యాండ్ క్లెయిమ్స్, స్ట్రచర్ క్లెయిమ్స్ క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న అవార్డు లు పాస్ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సంబంధిత ప్రాజెక్టుల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

### గంగసాని హుస్సేన్ రెడ్డి.

### వైసిపి మండల అధ్యక్షుడు.

**పామూరు,పెన్ పవర్ ,జూలై11**

బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు పామూరు మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించే వైయస్ఆర్సీపీ పామూరు మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రేపటి సమావేశానికి ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొంటారని ఆయన అన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు.. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, రెక్కల వెంకటేశ్వరరెడ్డి, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, మితికాల బాలకృష్ణ,గాజులపల్లి రాజశేఖర్ రెడ్డి, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు





**కందుకూరు పెన్ పవర్, జూలై 11:**

వలేటివారిపాలెం చుండి పంచాయతీ కాకర్ల పాలెం గ్రామానికి చెందిన బెజవాడ పురుషోత్తం, అమృతమ్మ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లబోతుల అంకయ్య, బోడ రమణయ్య, నల్లబోతుల కొండలరావు ఇతర నాయకులు పాల్గొన్నారు

# శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ ఎన్సిసి క్యాడెట్స్‌ను అభినందించిన సుబేదార్



**కందుకూరు పెన్ పవర్,జూలై 11**

పట్టణంలోని శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ లో 1878 ఎన్సిసి 34బి ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు- 34బి ఎన్సిసి వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో త్రిబుల్ ఐటీ ఒంగోలు వారు నిర్వహించిన "బి" సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ లో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ ఎన్సిసి క్యాడెట్స్ 32 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన మాస్ డ్రిల్ ,రైఫిల్ డీల్, మాస్ రీడింగ్, మొదలగు పరీక్షలలో అత్యున్నతమైన ప్రదర్శన కనపరిచి 32 మంది 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఈరోజు జరిగిన అభినందన కార్యక్రమంలో హవల్దార్ సుధీర్ కుమార్ హబల్దర్ గోపాలకృష్ణ బి సర్టిఫికెట్స్ కు ఇస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ ఉన్న భాస్కర రావు మాట్లాడుతూ మా కళాశాల ఎన్సిసి క్యాడెట్స్ మంచి క్రమశిక్షణతో ఉన్నత విలువలతో శ్రీ వివేకా కళాశాల కీర్తి ప్రతిష్టలను మరింత పెంచే విధంగా ఉత్తీర్ణత సాధించారని తెలియజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ అబ్బురి వెంకటేశ్వర్లు, బి శ్రీనివాసులు, ఎన్సిసి ఆఫీసర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుపరిపాల సాధ్యమవుతుందని టిడిపి కందుకూరు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నరిశెట్టివారిపాలెం గ్రామంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరుగుతూ తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాసులు, గుల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# వెంకటాద్రిపాలెం దాతలకు ధన్యవాదాలు

## మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి









**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

పాఠశాల అభివృద్ధికి వెంకటాద్రిపాలెం దాతల సహకారం ఎప్పుడూ ఉందని వారికి సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వెంకటాద్రి పాలెం జనరల్ మోడల్ ప్రైమరి పాఠశాల కు ఆ గ్రామానికి చెందిన ధాత రావూరి వెంకటేశ్వర్లు తండ్రి హనుమయ్య రూ. 10,000 విలువ చేసే రాక్ లు బహుకరించారు. ఇదే పాఠశాల లో సరస్వతీ విగ్రహం కూడా ఈయన నిర్మించడం అభినందనీయమని సుబ్బారెడ్డి అన్నారు. అనంతరం రావూరి వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన రావూరి కొండయ్య (సిఎ) పాఠశాల లో వెంకటాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అడిగిన వెంటనే విద్యార్థులు ఆడుకోవడానికి ప్లేస్టేషన్ 2,00,000 నిర్మించారు. మండల విద్యాశాఖ సుబ్బారెడ్డి ప్రారంభించారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సౌకర్యాలలో ముందుంటున్నట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్‌లో ఘనంగా హౌస్ ఇనాగరేషన్









**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం హౌస్ ఇనాగరేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇంగ్లీష్ ప్రావీణ్యత కలిగిన ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్స్ గా నియమించి..విద్యార్థుల కు స్పోకెన్ ఇంగ్లీష్ ప్రతిభను పెంచే విధంగా విద్యార్థులను నాలుగు హౌసెస్ గా విభజించారు. ఈ సందర్భంగా..బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించే ఇంగ్లీషు భాషలోని ప్రతిభను విద్యార్థులు సాధించాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి. బాలభాస్కర రావు మాట్లాడుతూ హౌస్ సిస్టం కాయిన్ సిస్టం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఇంగ్లీషు అనర్గళంగా మాట్లాడుతున్నారని,అంతే కాకుండా విద్యార్థులకి క్రమశిక్షణ కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంస్కృతిలో ఘనంగా ఈఈపి



**కందుకూరు పెన్ పవర్, జూలై 11**

పట్టణంలోనిశ్రీ సంస్కృతి స్కూల్ లో స్పీకింగ్ ట్రీ వారి ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ కావ్య చే ఈఈపి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారి వారి హౌస్ నేమ్స్ ప్రకారం క్విజ్ పోగ్రామ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొంకా చంద్రశేఖర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల భవిష్యత్తుకై జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ ప్రావీణ్యతను విద్యార్థుల మేధస్సును పదునుచేసేవిధంగా వారు భవిష్యత్ లో రాయబోయే కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ద మయ్యేల, విద్యార్థులకు ఇలాంటివి భవిష్యత్తుకు దోహదపడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సురేంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, కోఆర్డినేటర్ శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

జెడ్ పి కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, శివప్రసాద్ కాలనీ , కొత్త డొంక తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం 10 గం నుండి సాయంత్రం 4 గం వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# శ్రీ గాయత్రి ఒలంపియాడ్ లో ఉత్సాభరితంగా న్యూట్రిఫన్







**కందుకూరు పెన్ పవర్, జూలై 11**




శ్రీ గాయత్రి ఒలింపియాడ్ స్కూల్ నేడు తమ ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ఎంతో ఉత్సాహభరితంగా ఆకట్టుకునే "న్యూట్రి-ఫన్" కార్యకలాపాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన ఆహారం పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించబడింది అని అన్నారు. పిల్లలు పండ్ల థీమ్ ఆధారంగా రూపొందించిన ఫ్యాన్సీ దుస్తుల్లో బడికి హాజరయ్యారు, దీని ద్వారా పాఠశాల వాతావరణం రంగులమయం సృజనాత్మకంగా మారింది. ఈ ప్రత్యేక దుస్తులను తల్లిదండ్రులే ఎంతో ప్రేమగా తయారుచేసారు. పాఠశాల కార్యక్రమాన్ని గుండెతో ఆదరించి, తమ పిల్లలను ప్రోత్సహించారు. ఇలాంటి అద్భుత దుస్తుల్లో చిన్నారుల సమూహం ఆనందభరితంగా, పండుగలా ఉత్సాహంగా కనిపించింది. ఈ కార్యక్రమం పిల్లల సృజనాత్మకతను ప్రోత్సహించడంతోపాటు, ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రాముఖ్యతను కూడా గుర్తుచేసింది.శ్రీ గాయత్రి ఒలింపియాడ్ స్కూల్ తల్లిదండ్రులం దరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సహకార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## బీసీ బాలుర హాస్టల్‌లో వసతుల పరిశీలన

**కందుకూరు పెన్ పవర్, జూలై 11:**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఓవి రోడ్డులో గల బీసీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను, గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న భోజన నాణ్యత, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంగా హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, భోజనం నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## ఈరోజు ఉదయం 7గం.నుండి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం

డి. కృష్ణారెడ్డి విద్యుత్ శాఖ ఏడి.



**పామూరు, పెన్ పవర్, జూలై11**

విద్యుత్ మరమ్మత్తులలో భాగంగా పామూరు మరియు బొట్లగూడూరు గ్రామ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా ఈ రోజు ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏడి. డి. కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

## సైబర్ నేరలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

-సిఐ సుబ్బారావు





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

విద్యార్థులు గుడ్ అండ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం సిఐ సుబ్బారావు తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మార్కాపురం లోని కమల హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థినులు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు,మహిళలు యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సైదాబాబు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమాచారం ఎంతో గోప్యంగా ఉంచాలి

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

సిమ్ కంపెనీలు వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని మార్కాపురం సీఐ సుబ్బారావు సూచించారు. పట్టణంలోని జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన సిఐ సుబ్బారావు పాల్గొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఆన్లైన్ మోసాలు ఎక్కువైపోయాయని చెప్పారు. ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.




# పెరుగుతున్న జనాభా.. తగ్గుతున్న వనరులు

**ప్రపంచ జనాభా దినోత్సవం 2025 థీమ్ "ఒక న్యాయమైన,ఆశాజనకమయిన ప్రపంచం యువతకు వారు కోరుకున్న కుటుంబాలను సృష్టించే అధికారాన్నికల్పించడం"**

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 11**

కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యం. అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి పేర్కొన్నారు ప్రపంచ దినోత్సవ 2025 సందర్భంగా జనవిజ్ఞాన వేదికలో జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ భూమి మీదకు వచ్చే ప్రతి మనిషి మానవ వనరు. అంతేకాకుండా ఆదేశ అభివృద్ధికి బలము అన్నారు. జనాభా అధికంగా పెరిగితే ఆహార భద్రత, ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతాయని .అంతేకాకుండా సహజ వనరుల వినియోగము పెరిగి పర్యావరణము దెబ్బతిని తద్వారా మానవాళి వినాశనానికి చేరుతుందన్నారు. ఆధునిక కాలంలో మానవ వనరులకు చాలా ప్రాధాన్యత పెరిగిందని. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వనరులు పెరగడం లేదన్నారు.ముఖ్యంగా సహజ వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయన్నారు. 1987 "జూలై 11"న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకుందని. ఆరోజును "ప్రపంచ జనాభా దినం"గా ఐక్యరాజ్యసమితి గుర్తించిందన్నారు. ఇక 1989 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. నానాటికి పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాల ను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించడమే "ప్రపంచ జనాభా దినోత్సవ" ఆశయం అన్నారు. 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లను చేరుకుందని ఐరాస తెలిపిందన్నారు. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొందన్నారు. కాగా... అమెరికా 304 మిలియన్ల మంది జనాభాతో మూడో స్థానంలో ఉండగా... చైనా, భారత్‌లు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా సమితి అభిప్రాయపడిందని. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపిందని.భూ మండలంలో మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం ఈఉత్సవ ముఖ్యోద్దేశం అన్నారు. జగత్తులోని జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనదని. మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జలధ సంపదను వాడినంతగా ఈ జగత్తులో మరే ప్రాణి వాడదన్నారు. అంతేకాదు. మానవజాతి తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేయగలదన్నారు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడని. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలనలు, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనలు, బలిదానాలు దాగి ఉన్నాయి అన్న నగ్నసత్యాన్ని విస్మరించకూడదన్నారు.

జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నదని. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై... ఇంతింతై... అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది? భూమి ఎంతని మోస్తుంది? పర్యావరణ, వాతావరణ,



వనరుల స్థితిగతులు ఏవౌతాయి? ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది? అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం అన్నారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభావల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలని. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయన్నారు. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలయ్యాని తెలిపారు.



హద్దూ, అదుపులేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధపడుతుందన్నారు. తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా గడియారం ప్రకారం ప్రతి సెకనుకూ ఐదుగురు పుడుతున్నారని. ఇద్దరు చనిపోతున్నారు. అంటే ప్రపంచంలో భూమిమీద ప్రస్తుతం ఒక సెకెండుకు సగటున ముగ్గురు పెరుగుతున్నారన్నమాట ఇంకా లోతుగా పరికిస్తే నిమిషయానికి 180 మంది, గంటకు 10,800 మంది, రోజుకు 2,59,200 మంది ప్రతి ఏడాదికి 9,46,08,000 పెరిగిపోతున్నారన్నారు. మరో పక్క భూ సంపద క్షీణిస్తున్నదని. 2011 మార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్ల పైచిలుకు మాటేనన్నారు ఇంకో వాస్తవము గత పదేళ్ళ కాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రెజెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం అన్నారు. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా అధికారింకంగా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించిందన్నారు. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకవాలని లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలిప్పడం అనివార్యం అనడంలో మరో మాట లేదన్నారు.2024లో ప్రపంచ జనాభా 8.1బిలియన్స్ గా వుందని. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమేనన్నారు. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసిందని, అయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయినాము. కారణాలు అనేకం కావచ్చు. ముఖ్యమైనవిగా పేర్కొనాల్సినవి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం. ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం. ఇదే విషయంలో 1976లో భారత్‌లో (పాపులేషన్ కంట్రోల్ పాలసి) జనాభా నియంత్రణ పథకాన్ని అమలులోకి తెచ్చారన్నారు. దీనివల్ల జనాభాను మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం. ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగిందన్నారు. ఈ భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదని. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలని. 'ఒక బిడ్డ ముద్దు – రెండోది వద్దు' అన్న నినాదం అక్షర సత్యాన్ని చేయాలన్నారు. స్త్రీ సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను పోషించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయం అన్నారు. ముఖ్యంగా యువతరం నడుం కట్టాలని జనాభాను అదుపుచేసి విద్యావ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ బాంబుగా కాక మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి వందకోట్ల మార్గాలున్నాయని అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదన్నారు. 2025లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నప్పుడు, ప్రతి వ్యక్తికి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండే, హక్కులు గౌరవించబడే , స్థిరమైన అభివృద్ధి సాధించబడే ప్రపంచాన్ని మనం ఊహించుకుంచు కోవాలన్నారు. ఈ దిశగా పాలకులు కృషి చేయాలని.జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుందన్నారు. భూమాత భారం తగ్గుతుందని.కరోనా కారణంగా 2021లో చేపట్ట వలసిన జనాభా లెక్కల నిర్వహణ జరగలేదు. అందువల్ల ప్రస్తుత దేశ జనాభా వివరాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేవు.వనరులను పెంచుకోకపోతే పెరుగుతున్న జనాభాకు, సహజ వనరులకు మధ్య సమతుల్యత దెబ్బతింటుంది.కొన్ని దేశాల్లో జనాభా పెరుగుతుండగా, మరికొన్ని దేశాల్లో జనాభా తగ్గుతుందన్నారు. జనాభా పెరుగుతున్న ఆఫ్రికా దేశాలు పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో సతమతం అవుతున్నాయని,.కుటుంబ నియంత్రణ పాటించడం, స్త్రీ విద్యకు ప్రోత్సాహం, సహజ వనరులని కాపాడు కోవడం వంటి ద్వారా పెరుదలకు కొన్ని పరిష్కార మార్గాలు చూపవచ్చునన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలను మానుకోండి

లూనా జబీన్ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు.



**పామూరు,పెన్ పవర్ ,జూలై11**

స్త్రీ లేనిదే జననం లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు సృష్టే లేదని అంటారు. మనమందరం అలాగే భావిస్తాం. కానీ కొంతమంది వైసీపీ పార్టీ నాయకులు స్త్రీ ని అగౌరవపరచనిదే మా పార్టీయే లేదనే తీరులో ముందుకువెళ్తున్నారని పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ లూనా జబీన్ అన్నారు. ఆమె మాట్లాడుతూ కొవ్వూరులో ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న ఒక వైసీపీ నాయకుడు చెల్లి వరుస అయిన కొవ్వూరు శాసనసభ్యురాలు అయినా ప్రశాంతి రెడ్డి ని ఎంతో దారుణంగా మాట్లాడిన సంఘటనను మనం చూశాం. పెద్ద వయసురాలైన ఒక మహిళ గురించి అంత నీచంగా మాట్లాడటం యావత్ సమాజం ఖండిరచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. వైద్య, విద్య, మహిళలు ముందుంటున్నారు. కానీ రాజకీయాలలో మహిళలు తక్కువగా ముందుకు వస్తున్నారు. మాలాంటివారు రాజకీయాలలోకి వస్తున్నారంటే వారు ఒకరితో తిట్టించుకోవడానికో.. లేదంటే మా క్యారెక్టర్ గురించి మాట్లాడుతుంటే ఊరికనే ఉండడానికో మేము రాజకీయాల్లోకి రావడం లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేయడానికే మేము రాజకీయంలోకి వచ్చాం. అలాగే ప్రజాసేవ చేయడానికే రాజకీయాలలో ఉన్నామని లూనా జబీన్ అన్నారు. తెలుగుదేశం పార్టీని చూస్తే ఎవరైనా సోషల్ మీడియాలో ప్రక్కపార్టీ మహిళలపై చిన్నపోస్టు చేసినా సరే చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ వారు. అదీ తెలుగుదేశం పార్టీ యొక్క గొప్పతనం. ఆనాడు ఎన్‌టి రామారావు నుండి ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. మహిళలకు మొట్టమొదట స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. మహిళలకు సమాన హక్కును కల్పించింది తెలుగుదేశం పార్టీ. మహిళలు ఎన్ని కష్టాలైనా ఓర్చుకుంటారు. ఎన్ని బాధలనైనా తట్టుకుంటాము. కానీ క్యారెక్టర్ గురించి మాట్లాడితే మాత్రం ఆదిపరాశక్తిగా మారతారని లూనా జబీన్ అన్నారు.

## దేశం కోసం మధ్యవర్తిత్వంపై అవగాహన





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశముల ప్రకారం దేశం కోసం మధ్యవర్తిత్వం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మార్కాపూరం కోర్టుల ప్రాంగణం మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. న్యాయపరమైన అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా స్టాల్ ను మార్కాపురం అడిషన్ జూనియర్ సివిల్ జర్జీ యం. బాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బాలాజీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోవటం కోసం మధ్యవర్తిత్వమునకు చాలా ప్రాధాన్యత ఏర్పడిందని అన్నారు.కోర్టు లో నందు యుసఫ్ అలీ, హరికృష్ణ, మహబూబ్ వలి, శివ శంకర్ రెడ్డిలు ఇరు పార్టీలతో సమన్వయమును ఏర్పరచడంతో పాటు మధ్యవర్తులు పోషించవలసిన పాత్రను తెలియజేశారు. అర్జీదారులు ఈ అవకాశమును మధ్యవర్తిత్వం ద్వారా తమ కోర్టు కేసులకు ఉపయోగించుకోవలసినదిగా జడ్జి లు తెలియజేశారు .ఈ సందర్భంగా వన్ – కే వాక్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా ఆషాడ సారె వేడుకలు

## - శాకాంబరీ దేవి అలంకారం తో దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి అమ్మవారు

## - వాసవి అమ్మవారికి గోరింటాకు, సారె,లక్ష మల్లెలు సమర్పించిన శిద్దా లక్ష్మీ పద్మావతి


## - అమ్మవారి ఆషాడ మ్రొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు














**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

ఆశాడమాసం సందర్భంగా శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకారం,లక్ష మల్లెల పూజ; వైభవంగా; నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి,శిద్దా సుధావళి,శిద్దా కుటుంబ సభ్యులు నేతృత్వంలో జరిగిన గోరింటాకు పండుగలో అమ్మవారి శాకాంబరీ అలంకార వేడుకలలో ; మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు.ఆశాడమాసం శుక్రవారం; జరిగిన గోరింటాకు పండుగ,శాకాంబరీ అలంకారం, లక్ష మల్లెల పూజ; సందర్భంగా చీమకుర్తి, దర్శి మార్కాపురం, ఒంగోలు తదితర ప్రాంతల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గోరింటాకు పండగ; విశిష్టతను గురించి తలియచెప్పే రీతిలో పండగ నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా శుక్రవారం; ఉదయం శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసివున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు,విశేష కుంకుమ అర్చన విశేష పూల అలంకారాలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు తో శ్రీ వాసవి అమ్మవారి అలంకరణ, శాకాంబరీ అలంకారంతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శాకాంబరీ దేవి; అలంకారంతో శ్రీ వాసవి అమ్మవారు నయన మనోహరంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఆశాడ సారె వేడుకలు పునస్కరించు కొని; చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శుక్రవారం; జరిగిన శ్రీ వాసవి అమ్మవారి ఆషాడ గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకార వేడుకలలో; మాజీమంత్రి శిద్దా రాఘవరావు , శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.వివిధ రకాల,కూరగాయలతో ,అమ్మవారికి ఇష్టకరమైన పదార్థాలతో పాటు శిద్దా లక్ష్మీ పద్మావతి,సువాసినిలతో కలసి గోరింటాకు స్వయంగా రుబ్బి అమ్మవారికి చీర, రవికే, గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు 108 రకాల పదార్థాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి మహా హారతి అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవి అమ్మవారి కీర్తనలతో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్ష్యాత్తూ పెనుగొండ శ్రీ వాసవి అమ్మవారి క్షేత్రం తలపించింది,జై వాసవి నినాదంతో శ్రీ హరిహర క్షేత్రంలో భక్త జనసంద్రంగా మారింది.పూజ కార్యక్రమం అనంతరం శిద్దా లక్ష్మీ పద్మావతి ముత్తైదువులకు పసుపు కుంకుమ, గాజులు, ప్రసాదాలు అందచేశారు. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు,శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా జయశ్రీ,శిద్దా పుష్పాలత,శిద్దా జయభారతి, ఆర్యవైశ్య మహిళా;అధ్యక్షురాలు సువర్ణ,పల్లపోతు పద్మ, అరుణ,ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు,ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ,హరి వెంకట కుమారా చార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## లోతువానిగుంట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 11**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంట ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం నాయుడుపేట మున్సిపాలిటీలోని భూపయ్య కాలనీ,బీడీ కాలనీ,లోతువాని గుంట ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ ఫలాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లోతవానిగుంటలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాలువ అయిన విన్నమాల కాలువ చెత్తా,చెదారాలు,పిచ్చి మొక్కలతో నిండి అస్తవ్యస్తంగా ఉండడంతో డ్రైనేజీ నీరు పోయే వీలు లేక దుర్గంధ భరితంగా తయారైందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.అలాగే స్మశాన వాటికకు వెళ్లే దారి సరిగ్గా లేదని వివరించారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా విన్నమాల కాలవ, స్మశానవాటిక దారిలను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విన్నమాల కాలువ పూడిక తీయించడం తోపాటు స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,నాయకులు వినుకొండ ధనంజయ, జువ్వలపాటి మస్తాన్,బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్,పలుకూరు ముత్యాలయ్య,మొండెం బాబు, చేవూరు చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలి - మంత్రి గొట్టిపాటి రవికుమార్

### లాభసాటి వ్యవసాయంతోనే అన్నదాతలకు మేలు జరుగుతుంది -సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో డ్రోన్ల పంపిణీ







**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 11**

ఎన్నికల ముందు చెప్పిన విధంగా హామీలను అమలు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పనవీ ఎన్నో చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం కనిగిరిలో సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కనిగిరి, చంద్రశేఖరపురం, వెలిగండ్ల మండలాల రైతుల కోసం మూడు డ్రోన్లను అందజేశారు. ఒక్కో డ్రోన్ విలువ రూ.10 లక్షలు ఉంటుందని, ఇందులో 8 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయంలో ఆధునికతను అందిపుచ్చుకుని లబ్ధి పొందాలని సూచించారు. లాభసాటి వ్యవసాయంతోనే రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అనంతరం కనిగిరి మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లబ్ధిదారులతో సమావేశమైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీలు, సంక్షేమ పథకాల అమల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఒక్క ఏడాదిలోనే ఆరోగ్య శ్రీ పథకంలో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 400 కోట్లను కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి పేదల ఆరోగ్యం పట్ల ఉన్న చిత్త శుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. విద్యుత్ వినియోగం ప్రతి ఏడాది 6 నుంచి 8 శాతానికి పెరుగుతున్నా అందుకు తగిన విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం చేనేత, పవర్ లూమ్స్ కు ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. బార్బర్ షాపులకు కూడా త్వరలోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటలు నిరంతర విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లు, కొత్త లైన్లు వేస్తున్నట్లు చెప్పారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ పథకంలో రాష్ట్ర ప్రజలు భాగమవ్వాలని పిలుపునిచ్చారు. సోలార్ విద్యుత్ వల్ల కరెంట్ బిల్లులు తగ్గడంతో పాటు పవర్ లాసెస్ కూడా అదుపులో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# వీఆర్వోలు, విఏఏలకు శిక్షణా కార్యక్రమం





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే మరింత ఖచ్చితంగా పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలు, విధి విధానాలు అమల్లోకి తీసుకొని రావడం జరిగిందని తహసిల్దార్ చిరంజీవి తెలిపారు. శుక్రవారం వీఆర్వోలు, విఏఏలకు అవగాహన శిక్షణ కార్యక్రమం మండల తహసిల్దార్ వ్యవసాయ అధికారిని విధివిధానాల గురించి వివరించాడు. ఈ సందర్భంగా తహసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ పొలం గట్ల మీద ఉన్న చెట్లు, సాగు చేసిన పంట సర్వే నూతన విధానంను అమల్లోకి తేవడం జరిగిందన్నారు, వ్యవసాయేతర భూములు, ప్రభుత్వ భూములు తొలగింపు, పంట వేయని బీడు భూములు నూతన వర్గీకరణ, అభ్యంతర భూములలో పంట సర్వే నమోదు చేయరాదని. తెలిపారు. పంట ఉన్న లేకపోయినా వంద శాతం పంట నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. రైతు సాగు చేసిన పంట రకం మాత్రమే నమోదు చేయాలనీ సూచించారు. గత సంవత్సరం బహు వార్షిక, ద్వివర్షిక పంటలు ఫార్వర్డ్ ఆప్షన్ ఖరీఫ్ 2025 నుండిరద్దు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఫీల్డ్ సర్వే చేసి అనుమతించబడిన 20 మీటర్ల జియో ఫెన్సింగ్ లో ఫోటో తీయవలెను. లంక, ఏపీఐఐసీ వంటి భూముల్లో సాగు చేసిన పంటల సర్వే నమోదు జాయింట్ కలెక్టర్ అనుమతి తర్వాతనే ఈ పంట నమోదు చేయవలనీ అన్నారు. అదేవిధంగా తప్పుగా విస్తీర్ణం నమోదు చేసిన, తప్పు పంట మరియు వెరైటీ నమోదు చేసిన, 100% ఈ పంట నమోదు చేయకపోయినా తీవ్రంగా పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటామని సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో అధికారులందరూ ఈ పంట నమోదు ప్రక్రియలో పాటించవలసిన నియమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ , ఉద్యానవన అధికారి రమేష్, మార్కాపురం మండల వీఆర్వోలు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'గ్రీన్ పాస్ పోర్టులు'.. కూటమి వినూత్న కార్యక్రమం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మూడేళ్లలో కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేసింది. గురువారం నిర్వహించిన మెగా పేటీఎంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్కను పంపిణీ చేయనుంది. ఆ మొక్కతోపాటు గ్రీన్ పాసుపోర్టు ఒకటి అందజేసింది. ఈ పాసుపోర్టులో విద్యార్థి వివరాలతోపాటు ఆ విద్యార్థికి అందజేసిన మొక్క పేరు, అది నాటిన ప్రదేశం, మూడు నెలలకు ఒకసారి దాని పురోగతిని నమోదు చేయాలని ఆదేశించింది. విద్యార్థులకు సామాజిక బాధ్యత అలవరడంతోపాటు పచ్చదనం పెరిగేలా ఈ పథకానికి రూపకల్పన చేసింది. మెగా పేటీఎం కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైన ఉపాధ్యాయులు మొక్కలు పెంపకంపైనా వారితో చర్చించారు. 4వ తరగతి నుంచి ఆపై తరగతుల వారికి ఈ బాధ్యతను అప్పగించింది. విద్యార్థులు మొక్కలు పెంచడం ద్వారా ఐదు మార్కులు పొందనున్నారని ప్రభుత్వం తెలిపింది. విద్యార్థులు మొక్కలను ఎలా పెంచుతున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా గ్రీన్ కార్డులను తయారు చేయించిన ప్రభుత్వం వాటిపై ఉపాధ్యాయులు ఏటా రెండు సార్లు సంతకాలు చేయాలని సూచించింది. 'మొక్క పెరుగుదలతో నా ప్రయాణం' అనే క్యాప్షన్ తో తయారు చేసిన గ్రీన్ కార్డులు విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'అమ్మ పేరుతో ఒక మొక్క' స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు చెబుతున్నారు.

# 'కృతజ్ఞతలు'.. రాజీనామా ఆమోదంపై రాజాసింగ్ రియాక్షన్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి తాను చేసిన రాజీనామాను హైకమాండ్ ఆమోదించడం పట్ల.. తెలంగాణ కమలం పార్టీ నాయకు డు, ఫైర్‌బ్రాండ్, ఘోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. – కృతజ్ఞతలు – అంటూ.. ఆయన పోస్టు చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఆయన తన ఫ్యూచర్ ప్లాన్‌ను పేర్కొన్నారు. తాను హిందూత్వ కోసమే పుట్టానని.. తన చివరి శ్వాసవరకు కూడా హిందూత్వ కోసమే పనిచేస్తానని తెలిపారు. 11 సంవత్సరాల కిందట తొలిసారి తాను బీజేపీలో చేరానని.. అనేక ఇబ్బందులు పడ్డా.. హిందూత్వ కోసం పనిచేశానని రాజా సింగ్ తెలిపారు. పార్టీ తనకు మూడు సార్లు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చిందన్న ఆయన ఘోషా మహల్ ప్రజలు తనను మూడు సార్లూ గెలిపించారని.. పేర్కొన్నారు. తనకు మూడుసార్లు టికెట్ ఇవ్వడం పట్ల బీజేపీ జాతీయ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాను చేసిన రాజీనామాను ఆమోదించడం పట్ల తనకు బాధలేదన్నారు. అయితే.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలన్నదే తన లక్ష్యమని.. ఈక్రమంలో ఎంతో మంది కార్యకర్తలు..అలుపెరుగ కుండా పనిచేస్తున్నారని.. ఈ విషయాన్ని జాతీయ నాయకత్వానికి తెలియజేయాలన్న ఉద్దేశమే తనకు ఉందన్నారు. కానీ.. ఆ పనిచేయలేక పోయానన్నారు. తాను పదవుల కోసం.. అధికారం కోసం పార్టీని వదులు కోలేదని చెప్పారు. చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే పనిచేస్తానని తెలిపారు. తాను హిందువుగా పుట్టినందుకు.. ఆ సమాజం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు.

**ఇలాంటి ఫైర్ ఉంటుందా?**

రాష్ట్ర విభజన నేపథ్యంలో బీజేపీలో చేరిన రాజాసింగ్ అప్పటి వరకు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ నాయకుడిగా వ్యవహరిం చారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో వరుస విజయాలు దక్కించుకున్నారు. ఒకానొక సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఒక్కరే బీజేపీ తరఫున విజయం సాధించారు. అయినా.. అసెంబ్లీలోబలమైన వాణి వినిపించారు. ఫైర్ బ్రాండ్ రాజకీయాలను బీజేపీకి పరిచయం చేసిన ఘనత కూడా ఆయనదే.అంతేకాదు.. విషయం ఏదైనా తనదైన శైలిలో విరుచుకుపడడం, ఏటికి ఎదురీడడం రాజా స్టయిల్. రాజకీయాల్లో నాయకులు ఎంతో మంది వస్తుంటారు..పోతుంటారు. పార్టీల్లోనూ అంతే. కానీ.. రాజాసింగ్ వంటి ముక్కుసూటి నాయకుడు.. ఫైర్ ఉన్న నేతలు లభించడమే కాదు.. వారిని తట్టుకోవడం కూడా.. పార్టీలకు కష్టమే!. ఇదే.. రాజా రాజకీయాలకు ఒకరకంగా ప్లస్ అయితే.. మరికొన్ని రకాలుగా మైనస్ అయిందనేది పరిశీలకులు చెబుతున్న మాట.

# ఐటీ, రియల్ ఎస్టేట్ బూమ్‌తో ఈ జిల్లాకు వలసల వెల్లువ

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుండగా జిల్లా జనాభా గణనీయంగా పెరుగుతోంది. రాష్ట్రంలో పారిశ్రామికంగా, రియల్ ఎస్టేట్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల్లో రంగారెడ్డి ముందు వరుసలో నిలుస్తోంది. ఇదే కారణంగా ఇక్కడ నివాసానికి వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువవుతోంది.

**2011 నుంచి ఇప్పటి దాకా జనాభా పెరుగుదల**

2011 జనాభా లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో మొత్తం 24,46,265 మంది నివసించేవారు. వీరిలో 12,54,184 మంది పురుషులు కాగా, 11,92,081 మంది మహిళలు. కానీ ఆ తర్వాతి సంవత్సరాల్లో జిల్లా అభివృద్ధి చెందడం, ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల జనాభా విపరీతంగా పెరిగింది. 2023 నవంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తాజా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 18 ఏళ్ల పైబడిన ఓటర్ల సంఖ్య ఏకంగా 35,23,219 కు చేరింది. ఇది చూసినప్పుడు మొత్తం జనాభా 48 లక్షల వరకు చేరిందని జనగణన నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వలసలతో వేగంగా పెరుగుతున్న జిల్లా**

హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న ఈ జిల్లాలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు పెరిగాయి. దీంతో ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడకు వలస వస్తున్నారు. అంతేకాదు హౌసింగ్ ప్రాజెక్టులు, అపార్ట్‌మెంట్ల బూమ్ కారణంగా రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. ఇవన్నీ కలిసే జిల్లాలో జనాభా వేగంగా పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

# తప్పుకోవాలంటున్న ఆర్ఎస్ఎస్...మోడీ గురించేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ షార్ట్ కట్ లో ఆర్ఎస్ఎస్. వందేళ్ళ ఈ సంస్థకు ఎన్నో అంగాలు ఉన్నాయి అందులో రాజకీయ అంగమే బీజేపీ. బీజేపీ విధి విధానాలను శాసించేది ఆర్ఎస్ఎస్ అన్నది అంతా అంటారు. ఈ రోజున బీజేపీలో ఉన్న కీలక నాయకులు అంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే. ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్, తెలుగు నాట చూస్తే వెంకయ్యనాయుడు, కిషన్ రెడ్డి వంటి వారు అంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే. ఆర్ఎస్ఎస్ అంటే మార్గదర్శిగా బీజేపీ భావిస్తుంది. అలాంటి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఆయన కామెంట్స్ చేశారు. వయసు ఏడున్నర పదులు దాటితే ఆ నాయకులు ఇక విశ్రాంతి తీసుకోవాలని కొత్త వారిని బాధ్యతలు అప్పగించాలని మోహన్ భగవత్ అన్నారు.

మనకు ఎవరైనా 75 ఏళ్ళ వయసు వచ్చిందని శాలువా కప్పారు అంటే ఇక గౌరవంగా తప్పుకోమని అర్థమని కూడా ఆయన చెప్పారు. వయసు పెరిగాక రాజకీయ నాయకులు హుందాగా తప్పుకోవాలని ఇతరులకు దారి చూపించాలని ఆయన కోరారు. ఆయన ఈ విధంగా చేసిన కామెంట్స్ ఇపుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఎందుకంటే ఆయన జనరల్ గా అన్నా కూడా అందరి కంటే ఎక్కువగా బీజేపీకే అవి వర్తిస్తాయని అంటున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఆయన మార్గదర్శకత్వం చేసేది బీజేపీకే కాబట్టి ఆ పార్టీ నాయకులకే ఈ వ్యాఖ్యలు శిరోధార్యంగా ఉండాల్సి ఉంటుందని అన్నారు.

ఈఅ మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఒక్కసారి పరిశీలిస్తే కనుక ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారా అంటూ అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. నరేంద్ర మోడీ ప్రస్తుతం వయసు 74 ఏళ్ళు. ఈ ఏడాది సెప్టెంబర్ 17తో ఆయనకు 75 ఏళ్ళు నిండుతాయి. అంటే ఆ ఏజ్ వచ్చాక స్వయంగా మోడీ ప్రధాని పీఠం నుంచి తప్పుకుని ఇతరులకు అది అప్పగించాలని పరోక్షంగా సూచించారా అన్న చర్చ అయితే సాగుతోంది. అయితే ఈ విషయంలో బీజేపీ



నేతలు మాత్రం జనరల్ గా చేసిన వ్యాఖ్యలుగానే చూస్తున్నారు. ఇక బీజేపీలో చూస్తే చాలా మంది నాయకులను 75 ఏళ్ళు మీరారు అని లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయించకుండా గతంలో తప్పించారు అని గుర్తు చేస్తున్నారు. బీజేపీ ఈ రోజున ఈ రూపంలో ఉంది అంటే దానికి అన్ని విధాలుగా నారూ నీరూ పోసిన వరిష్ట నేత ఎల్ కే అద్వానీని 75 దాటారు అనే 2019లో లోక్ సభ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదని అంటున్నారు. అలాగే మరో సీనియర్ నేత బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షుడు అయిన మురళీ మనోహర్ జోషీ విషయంలోనూ పక్కన పెట్టారని అంటున్నారు. ఇలా చాలా మందిని వయసు కారణంగా పార్టీ సేవలకు దూరంగా ఉంచిన ఈ నిబంధన ఇపుడు బీజేపీలో నడుస్తోందా అంటే లేదని అన్న వారే ఎక్కువగా ఉన్నారు. మోడీతోనే బీజేపీ అన్నట్లుగా ఇపుడు పరిస్థితి ఉంది. ఒక విధంగా చెప్పాలీ అంటే మోడీయే బీజేపీ అన్నట్లుగా కూడా ఉందని అంటారు. దాంతో మోడీకి ఈ నిబంధన వర్తించదని అంటున్న వారూ ఉన్నారు. అంతే కాదు బీజేపీలో వయసు నిబంధన ఏదీ లేదని చెబుతున్నారు.

అయితే మోహన్ భగవత్ అన్నది మాత్రం అందరి గురించేనా లేక మోడీ గురించా అన్నది అయితే చర్చగా ఉంది. బీజేపీలో ఒకనాడు 75 ఏళ్ళ విధానం అమలు చేసి ఇపుడు కాదు మాకు లేదు అంటే దానిని సమర్థించుకోవడమూ కష్టమే అని అంటున్నారు. మోడీ ఇప్పటికే మూడు సార్లు ప్రధానిగా ఉన్నారు. అయితే ఆయనకు ఈ టెర్మ్ లో అయితే మధ్యలో విరమించుకోవడం వంటిది ఉండకపోయినా 2029 నాటికి మాత్రం ఆయన ప్రధాని అభ్యర్థి కారు అన్నది చెప్పాలన్నదే ఈ వ్యాఖ్యల ఉద్దేశ్యమా అని కూడా విశ్లేషించేవారు ఉన్నారు. ఏది ఏమైనా మోడీ మరింత కాలం ప్రధానిగా ఉంటారని బీజేపీలో వాదన ఉంది. మోడీ ఎపుడు కావాలనుకుంటే అపుడే రాజకీయాల నుంచి తప్పుకుంటారని కూడా అంటున్నారు. ఇక చూస్తే కనుక బీజేపీకి ఆర్ఎస్ఎస్ కి ఏమైనా గ్యాప్ ఉందా లేదా అన్నది ఈ వ్యాఖ్యల తరువాత జరిగే పరిణామాల బట్టి అర్థం అవుతుందని కూడా అంటున్నారు.

# విదేశీ మీడియాకు అజిత్ దోవల్ సంచలన సవాల్... ఇది వేరే లెవెల్!

**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్ కు నష్టం కలిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ సీరియస్ గా స్పందించారు. ఇందులో భాగంగా... పాక్ దాడుల్లో భారత్ కు నష్టం కలిగిందని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు.

అవును... ఆపరేషన్ సిందూర్ భారతదేశానికి గర్వకారణమైన క్షణం అని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రశంసించారు. ఈ సమయంలో పాక్ చేసిన దాడుల్లో భారత్ కు నష్టం జరిగిందనే విదేశీ మీడియా నివేదికలను ఆయన తోసిపుచ్చారు. భారతీయ ఆస్తుల విధ్వంసం గురించి ఒక్క చిత్రాన్ని అయినా, కనీసం పగిలిన గాజు ముక్కనైనా చూపించాలని ఆయన సవాలు చేశారు.

తాజాగా ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో మాట్లాడిన అజిత్ ధోవల్... ఈ ఆపరేషన్ 23 నిమిషాల పాటు జరిగిందని.. సరిహద్దుల సమీపంలోనూ, సరిహద్దుకు దూరంగా పాకిస్తాన్ లోపల సరిగ్గా తొమ్మిది నిర్దేశించిన లక్ష్యాలను భారత సైన్యం ఛేదించిందని అన్నారు. దీనికోసం ఉపయోగించి స్వదేశీ పరిజ్ఞానం విషయంలోనూ తాము ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. భారత సైన్యం జరిపిన దాడుల్లో పాకిస్థాన్ లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు బయటకు వచ్చాయి కానీ.. భారత్ కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు. భారత్ కు




చెందిన ఆయుధ స్థావరాలపైనా మన సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే సవాల్ విసిరారు.

ఇదే సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయని చెప్పిన దోవల్... పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా అడ్డుకున్నట్లు తెలిపారు.

కాగా... జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ మద్దతుతో జరిగిన ఉగ్రవాద దాడిలో బైసరన్ లోయలోని 25 మంది పర్యాటకు, ఒక స్థానికుడు మరణించిన సంగతి తెలిసిందే. దీంతో... దీనికి ప్రతీకారంగా మే 7న భారత ఆపరేషన్ సిందూర్ అంటూ ప్రతీకార దాడి చేసింది. 23 నిమిషాల ఈ మెరుపుదాడితో పాక్ లోని ఉగ్రవాదులు వణికిపోయారు. ఈ సమయంలో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది కీలక ఉగ్రవాద స్థావరాలపై భారత వైమానిక దళం దాడులు చేసింది. వాటిలో బహావల్ పూర్ లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురిడ్కేలోని లష్కరే తోయిబా కీలక స్థావరం ఉన్నాయి. ఈ దాడిలో సుమారు 100 మంది వరకూ ఉగ్రవాదులు మరణించినట్లు చెబుతున్నారు!దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ డ్రోన్, క్షిపణి దాడులతో భారత్ పై ఎదురుదాడికి ప్రయత్నించింది. అయితే వాటన్నింటినీ భారతదేశ గగనతల రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పాక్ దాడుల్లో భారత్ కు నష్టం వాటిల్లిందంటూ విదేశీ మీడియా చేస్తోన్న ప్రచారంపై అజిత్ దోవల్ స్పందించారు. పగిలిన గాజు ముక్కైనా చూపించాలని సవాల్ విసిరారు.

# మర్డర్ కి కారణం ఈ వీడియోనేనా?

**హైదరాబాద్ పెన్ పవర్:** గురుగ్రామ్‌లో టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అత్యంత దారుణంగా... ఆమె సొంత తండ్రి దీపక్ యాదవ్ చేతిలోనే మరణించడం ప్రజలను షాక్‌కు గురి చేసింది. ఈ సంఘటన వెనుక అసలు కారణం ఏంటన్న దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నా... తాజాగా వెలుగులోకి వస్తున్న వివరాలు విషాదానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**హత్యకు దారితీసిన 'వీడియో' వివాదం?**

రాధికా ఓ యువకుడితో కలిసి తీసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఇంట్లో గొడవలు మొదలయ్యాయని సమాచారం. అదే సమయంలో ఆమె ఎక్కువగా రీల్స్ చేయడం, సోషల్ మీడియాలో ఎక్కువగా సమయాన్ని గడపడం, ఆర్థికంగా స్వతంత్రంగా మారడం తండ్రికి ఇష్టం లేకపోయినట్లు చెబుతున్నారు. ఆ వీడియో ఇంట్లో పరువును దిగజార్చిందని దీపక్ భావించి కుమార్తెపై కోపాన్ని పెంచుకున్నట్టు తెలుస్తోంది. ఇది చివరికి ఈ దారుణానికి దారితీసిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**సంపాదన కాదు.. పరువే ప్రధాన కారణమా?**

రాధిక సంపాదిస్తున్న డబ్బు చూసి అసూయపడ్డ తండ్రే ఆమెను చంపాడన్న వాదన మొదట ప్రచారంలోకి వచ్చింది. కానీ, దీపక్ యాదవ్ నెలకు రూ. 17 లక్షల వరకు సంపాదిస్తున్నాడని, విలాసవంతమైన ఫామ్ హౌస్‌లు, అనేక ఆస్తులు ఉన్నాయన్న నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆర్థిక అంశం కాకుండా, పరువు, వ్యక్తిగత కోపం, కుటుంబంలో ఉన్న భిన్నాభిప్రాయాలే ఈ దారుణ హత్యకు దారి తీసినవని నిపుణులు భావిస్తున్నారు. పితృస్వామ్య భావజాలం, ఆధునిక భావాలున్న యువతి స్వాతంత్ర్యం పట్ల అసహనం ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని పలువురు విశ్లేషిస్తున్నారు.

**హత్య అనంతరం తల్లిదండ్రుల వైఖరి**

హత్య జరిగిన సమయంలో ఇంట్లోనే ఉన్నప్పటికీ.. కుటుంబ



సభ్యుల్లో ఎవరూ కూడా తక్షణ స్పందన చూపించలేదు. రాధిక తల్లి మంజు యాదవ్ పోలీసులు ప్రశ్నించగానే జ్వరమొచ్చిందని, తెలియదని చెప్పి నోరు విప్పేందుకు నిరాకరించింది. దీపక్ యాదవ్ మాత్రం తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. అతని వద్ద లైసెన్స్‌డ్ 32 బోర్ రివాల్వర్ ఉండటం, అలాగే మానసిక స్థితిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. తల్లి మౌనం వెనుక ఉన్న కారణాలు కూడా మిస్టరీగా మారాయి.

**రాష్ట్ర స్థాయి క్రీడాకారిణి.. దారుణాంతం**

రాధికా యాదవ్ రాష్ట్ర స్థాయిలో పలు టోర్నమెంట్లలో మెడల్స్ సాధించిన క్రీడాకారిణి. ఆమె విజయాలు కుటుంబానికి గర్వకారణంగా ఉండే సమయంలో ఇలా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికర విషయం. వంటగదిలో బ్రేక్ ఫాస్ట్ తయారు చేస్తుండగా తండ్రి వెనక నుంచి ఐదు రౌండ్లు కాల్పులు జరపడం ఘటన తీవ్రతను, ఉద్దేశపూర్వకతను స్పష్టం చేస్తుంది. ఆమె క్రీడా రంగంలో సాధించిన విజయాలను చూసి గర్వపడాల్సిన తండ్రే ఇలా అత్యంత దారుణంగా ఆమెను హతమార్చడం అందరినీ కలచివేస్తోంది.

ఇంత ఆర్థికంగా బలమైన కుటుంబంలో, ముద్దుల కూతుర్ని ప్రేమించిన తండ్రి

నుంచి అలాంటి దారుణ చర్య రావడం సమాజాన్ని ఆలోచనలో పడేసింది. ఒక యువతి స్వతంత్రంగా జీవించాలనే కోరికకు అడ్డుగా 'పరువు' అనే భ్రాంతి నిలవడమా? అన్న ప్రశ్న ప్రస్తుతం నలుమూలల నుంచీ వినిపిస్తోంది. ఈ ఘటన మహిళా భద్రత, కుటుంబ వ్యవస్థలో భావోద్వేగాల పాత్రపై సమాజం మళ్ళీ ఆలోచించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆధునిక సమాజంలోనూ పరువు పేరుతో జరిగే నేరాలు, ముఖ్యంగా కుటుంబసభ్యుల చేత జరిగే హింసపై తీవ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

# గిల్‌కు వన్డే కెప్టెన్సీ.. రోహిత్ శర్మను తప్పించడానికి కారణం ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ లో మరో సంచలన మార్పు బీసీసీఐ తీసుకోబోతున్నట్టు సమాచారం. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను వన్డేల్లో కూడా సారధ్య బాధ్యతలు అప్పజెప్పనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం టీమిండియా వన్డే కెప్టెన్ గా ఉంటున్న రోహిత్ శర్మ స్థానంలో గిల్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోనున్నాడు. రిపోర్ట్స్ ప్రకారం గిల్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇద్దరు జర్నలిస్టులు పోస్టా పోస్ట్ చేయడం గురువారం (జూలై 10) సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీమిండియా తదుపరి ఆడబోయే వన్డే సిరీస్ కు గిల్ టీమిండియా వన్డే కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్ ను అక్టోబర్ లో ఆస్ట్రేలియాపై ఆడనుంది. ఈ సిరీస్ నుంచి గిల్ కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలుస్తుంది. గిల్ భవిష్యత్ కెప్టెన్ గా కితాబులు అందుకుంటున్నాడు. టీ20 ఫార్మాట్ లోనూ ఈ టెస్ట్ కెప్టెన్ కు వైస్ కెప్టెన్సీ ఇవ్వనున్నట్టు సమాచారం. చివరిసారిగా రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్ నుంచి దూరమైన హిట్ మ్యాన్ వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. మూడు ఫార్మాట్ లకు ముగ్గురు కెప్టెన్ లను కొనసాగడం బీసీసీఐ ఆలోచనల్లో లేనట్టు స్పష్టమవుతుంది.

**రోహిత్ తప్పించడానికి కారణం ఇదే!**

రోహిత్ శర్మ ప్రస్తుత వయసు 37 సంవత్సరాలు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు రోహిత్ శర్మ ఆడడం దాదాపుగా ఖాయమైంది. ఫిట్ నెస్ లో హిట్ మ్యాన్ కు సమస్యలు ఉన్నాయి. ఇటీవలే ఐపీఎల్ లో సైతం రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగాడు. దీంతో పాటు ఇప్పటి నుంచే గిల్ కు కెప్టెన్ గా అవకాశమిస్తే 2027 వరల్డ్ కప్ లోపు అనుభవాన్ని సంపాదించుకుంటాడనే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని గిల్ కు టెస్ట్, వన్డే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# పంత్ స్థానంలో జురెల్ బ్యాటింగ్ చేయవచ్చా.. ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న లార్డ్స్ టెస్టులో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. తొలి రోజు ఆటలో భాగంగా చేతి వేలికి గాయమైంది. దీంతో పంత్ గాయం కారణంగా గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. బుమ్రా వేసిన 34 ఓవర్ రెండో డెలివరీ పంత్ ఎడమ చేతి వేలికి బలంగా తగిలింది. నొప్పితో విలవిల్లాడడంతో ఫిజియో వచ్చి స్ప్రేను తన చేతి వేలికి చల్లాడు. నొప్పి తగ్గకపోవడంతో పంత్ గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. పంత్ స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపింగ్ చేయడానికి వచ్చాడు. రెండో రోజు పంత్ గాయం నుంచి కోలుకోకపోవడంతో వికెట్ కీపింగ్ చేయడానికి జురెల్ బరిలోకి దిగాడు. పంత్ గాయంపై ఎలాంటి అప్ డేట్ లేదు. రెండో రోజు టీమిండియా బ్యాటింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంత్ బ్యాటింగ్ ఆడకపోతే పరిస్థితి ఏంటి అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ పంత్ బ్యాటింగ్ చేయలేకపోతే అతని స్థానంలో వికెట్ కీపింగ్ చేస్తున్న ధృవ్ జురెల్ బ్యాటింగ్ చేయవచ్చా అనే ప్రశ్న ఎదురవుతుంది. ఐసీసీ రూల్స్ ప్రకారం పంత్ బ్యాటింగ్ చేయడానికి రాలేకపోతే అతని స్థానంలో జురెల్ బ్యాటింగ్ చేసే అవకాశం లేదు. ఐసీసీ ప్రస్తుత టెస్ట్ రూల్స్ ప్రకారం, ఒక ఆటగాడు కంకషన్ కు గురైనప్పుడు మాత్రమే ప్రత్యామ్నాయం ఆటగాడిని భర్తీ చేయగలడు. పంత్ గాయం అతని చేతికి సంబంధించింది. తలకు సంబంధించినది కాదు. కాబట్టి జురెల్ ఫీల్డింగ్ ప్రత్యామ్నాయం మాత్రమే. అతను కీపింగ్ చేయడానికి మాత్రమే ఉంటుంది. బ్యాటింగ్ చేయడానికి అర్హత లేదు. ఒకవేళ ఈ మ్యాచ్ లో పంత్ బ్యాటింగ్ కు రాకపోతే టీమిండియాపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తుంది. సూపర్ ఫామ్ లో ఉన్న పంత్ త్వరగా కోలుకోని బ్యాటింగ్ కు రావాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తొలి టెస్టులో రెండు సెంచరీలు కొట్టి అదరగొట్టిన పంత్ రెండో రెండో ఇన్నింగ్స్ లో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు.

# దమ్ముంటే తిరుగు.. సెంచరీకి ముందు రూట్‌ను భయపెట్టిన జడేజా




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ తొలి రోజును అద్భుతంగా ముగించింది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో రూట్ అజేయంగా 99 పరుగులు చేసి ఇంగ్లాండ్ ను పటిష్ట స్థితిలో ఉంచాడు. టీమిండియా బౌలర్లను సమర్ధవంతంగా అడ్డుకున్న రూట్.. 191 బంతుల్లో 9 ఫోర్లతో 99 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. తొలి రోజు ఆట ముగుస్తుందనుకున్న సమయంలో రూట్ సెంచరీ చేసే అవకాశం ఉన్నప్పటికీ.. జడేజా కారణంగా 99 పరుగుల వద్ద ఆగిపోయాడు. సరదాగా జడేజా చేసిన ఈ పని సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తొలి రోజు ఆటలో భాగంగా ఆకాష్ దీప్ తన చివరి ఓవర్ వేశాడు. ఈ ఓవర్ కు ముందు రూట్ 96 తో క్రీజ్ లో ఉన్నాడు. రెండో బంతికీ రెండు పరుగులు తీసుకున్న రూట్ 98 పరుగులకు చేరుకున్నాడు. నాలుగో బంతికి థర్డ్ మ్యాన్ వైపు కొట్టి సింగిల్ పూర్తి చేసుకున్నాడు. రెండో పరుగు తీద్దామా.. వద్దా అనే ఆలోచనలో ఉన్నాడు. ఈ సమయంలో జడేజా బంతిని కింద పడేసి రూట్ వైపుగా చూస్తూ రన్ తిరుగు అని సైగలు చేశాడు. రూట్ తిరగాలనుకున్నప్పటికీ రిస్క్ ఎందుకు అని ఆగిపోయాడు. చివరి రెండు బంతులను స్టోక్స్ డిఫెన్స్ ఆడడంతో పరుగులేమీ రాలేదు. జడేజా చేసిన ఈ చిలిపి పనితో రూట్ తొలి రోజు 99 పరుగుల వద్ద నాటౌట్ గా మిగిలిపోయాడు.తొలి రోజు జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే గురువారం మొదలైన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు శుభారంభం లభించింది. జో రూట్ (191 బాల్స్‌లో 9 ఫోర్లతో 99 బ్యాటింగ్), ఒలీ పోప్ (44) రాణించడంతో.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 83 ఓవర్లలో 251/4 స్కోరు చేసింది. రూట్‌తో పాటు బెన్ స్టోక్స్ (39 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. నితీశ్ రెడ్డి రెండు వికెట్లు తీశాడు. బుమ్రా, జడేజాలకు తలో వికెట్ దక్కింది.

# అనుష్క ఫస్ట్ లవ్ అతడే..





టాలీవుడ్‌లో సెన్సిబుల్ పెర్ఫార్మెన్స్, స్ట్రాంగ్ ఫీమేల్ రోల్స్‌తో సత్తా చాటిన నటి అనుష్క శెట్టి. బాహుబలి తర్వాత ఆమె క్రేజ్ దేశవ్యాప్తంగా విస్తరించింది. అంతకుముందే 'అరుంధతి', 'వేదం', 'భాగమతి' వంటి చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనుష్క.. బాహుబలి తర్వాత తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్త వహిస్తోంది. కమర్షియల్ సినిమాలకు దూరంగా ఉండి కంటెంట్‌కి ప్రాధాన్యతనిచ్చే కథలే ఎంచుకుంటోంది.

వాస్తవానికి అనుష్క లాంటి స్టార్ హీరోయిన్, క్రేజ్ ఉన్న సమయంలో వరుస సినిమాలు చేయవచ్చు. కానీ ఆమె మాత్రం స్క్రిప్ట్‌కి న్యాయం చేయగల పాత్రలకే ఓకే చెబుతోంది. అందుకే గత కొన్నేళ్లలో ఆమె చేసిన సినిమాల సంఖ్య తక్కువైనా, ప్రతి ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలిచింది. ఇటీవలే పూర్తయిన 'ఘాటీ' సినిమా కూడా వైవిధ్యభరితమైన కథతో రూపొందినట్లు సమాచారం. ఇది విడుదలకు సిద్ధంగా ఉంది. ఇదిలా ఉండగా, అనుష్క తన వ్యక్తిగత జీవితంలో అరుదుగా స్పందిస్తుంటుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ లవ్ గురించి చెప్పింది. ఇక ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ఆరో తరగతి చదువుతున్నప్పుడు మా క్లాస్‌లో ఓ బాలుడు వచ్చి నాకు 'ఐ లవ్ యూ' అన్నాడు. అప్పుడు ఆ మాట అర్థం కాకపోయినా, ఏదో కొత్త ఫీలింగ్ కలిగింది. నేనూ సరిగ్గా తెలియకపోయినా 'ఓకే' చెప్పాను. అది చిన్న విషయమే కానీ, ఇప్పటికీ ఆ జ్ఞాపకం మధురంగా మిగిలిపోయింది" అంటూ అనుష్క చెప్పిన ఈ విషయంపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు.

ఈ మాటలతో అనుష్కలోని అమాయకత్వం, నిజాయితీ బయటపడింది. స్టార్ స్టేటస్ ఉన్నప్పటికీ చిన్నప్పటి ప్రేమ జ్ఞాపకాన్ని ఈ విధంగా పంచుకోవడం అభిమానులకు ఆసక్తికరంగా అనిపించింది. "అనుష్క ఎప్పటికీ పాజిటివ్ పర్సనాలిటీ" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటీ' సినిమాపై బాగానే అంచనాలున్నాయి. ఇది ఆమె నటనకు మరో సవాల్‌గా మారనుందని తెలుస్తోంది. గతంలో 'నిశ్శబ్దం'లో మ్యూట్ క్యారెక్టర్‌లో నటించి విమర్శకుల ప్రశంసలు పొందిన అనుష్క, ఈసారి 'ఘాటీ'లో మరో డిఫరెంట్ షేడ్ చూపించబోతున్నట్లు చిత్రబృందం అంటోంది. ఈ సినిమా విడుదల తర్వాత ఆమె తదుపరి ప్రాజెక్ట్‌లు కూడా క్రమంగా ప్రకటించే అవకాశం ఉంది.



మిమీ చక్రవర్తి కొత్త క్యాండిడ్ ఫ్రేమ్ కేవలం విస్మయం కలిగిస్తుంది

వర్షం కురిసినా, నివేదా పేతురాజ్ ఉల్లాసంగా ఉంచుతుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com